
# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 9, నవంబర్ 2024 16 పేజీలు


## ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రి శ్రీధర్‌బాబు



2లో...

మంథని - ప్రభాతవార్త: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రాష్ట్రఐటీ మంత్రి శ్రీధర్‌బాబు శుక్రవారం పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.



# ధాన్యం కేంద్రాల వద్ద రైతులు నిరీక్షణ

15 రోజుల నుండి కేంద్రాల వద్దనే వరి ధాన్యం

రైస్ మిల్లులకు అలాట్మెంట్ కానీ ధాన్యం

ధాన్యం తూకం వేయని వైనం

తక్కువ ధరకు దళారులు, రైస్ మిల్లర్లు ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్న వైనం

తీవ్రంగా నష్టపోతున్న రైతులు

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త : ఆరుగాలం శ్రమించి రైతులు వరిధాన్యాన్ని పండిస్తే ధాన్యం విక్రయాలకై కేంద్రాలలో ఆలస్యం కావడంతో దళారులకు రైస్‌మిల్లర్లకు తక్కువ ధరలకే విక్రయించడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. జగిత్యాల జిల్లాలో రైతులు వరిధాన్యం పంట ఎక్కువ మొత్తంలో సాగు చేశారు. ప్రభుత్వం సన్న రకాలు వేయమని రూ. 500 బోనస్ ఇస్తామని తెలపడంతో అనేక మంది రైతులు సన్న రకాలు ధాన్యం సాగు చేశారు.

2లో..



ఐఎంఎల్ డిపోలో ప్రైవేట్ వ్యక్తి పెత్తనం

అసలు లిక్కర్ డిపోలో ఏం జరుగుతుంది..?

# డిఎం షాడో ఎవరు...?

2 లో..

కరీంనగర్ బ్యూరో, ప్రభాత వార్త: అక్కడ నిజాలు ఉండవు.. వాటితో అస్సలు పనిలేదు.. అధికారుల షాడో లే రాజ్యమేలుతారు. ఒకప్పుడు ప్రజాప్రతినిధుల అనుచరగణం వారి ప్రతినిధులుగా పాలనాపరమైన పనులు చక్కబెట్టి షాడోలుగా ఎదిగారు. ఆ సంస్కృతి ఇప్పుడు విస్తరించి ప్రభుత్వ యంత్రాంగాలకు ప్రస్తుత పరిస్థితుల్లో అధికారులకు వసూలు రాజాలుగా మారిన వారికే పవర్ ఎక్కువ.. ఎందుకంటే పెద్ద సర్ షాడోలు మరి.. ఆ మాత్రం పవర్ ఉంటుందిలే.. పెద్ద సర్ ఆఫీస్ కి రాకపోయినా అనుచరుడు ఫోన్ చేసి అన్ని పనులు చక్కబెడుతుంటాడు.. అందుకే నిజ ప్రతిరూపం కంటే షాడోనే పవర్ ఫుల్ మరి.. ఇంతకీ అసలు విషయం ఏమిటి అంటారా.. తినేముందు రుచి చూడటం ఎందుకు.. అసలు కంటే కోసరు కోసమే ఎక్కువగా యుద్దాలు చేసుకునే రోజులు.. అసలు విషయం ఏమిటంటే కరీంనగర్ పట్టణ సమీపంలోని డీర్ పార్క్ వద్ద ఐఎంఎల్ డిపో ఉంది.



జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

2లో...

# భూసేకరణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: వరంగల్-మంచిర్యాల జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియ పూర్తి చేసే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.

# ధాన్యం కేంద్రాల వద్ద రైతులు నిరీక్షణ





**మొదటి పేజి తరువాయి...**

ప్రభుత్వం రైస్‌మిల్లర్లను బ్యాంకు షూరిటీలు ఇచ్చి రైతుల వద్ద నుండి దాన్యాన్ని తీసుకొని మిల్లింగ్ చేయాలని తెలపడంతో కొందరు రైస్ మిల్లర్లు బ్యాంకు షూరిటీ ఇవ్వమని తెలపడంతో పాటు వారి ధాన్యాన్ని రైతుల వద్ద నుండి తీసుకోమని మిల్లింగ్ చేయమని కలెక్టర్‌కు ధరఖాస్తు చేసుకున్నారు.జిల్లాలో కొన్ని మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించప్పటికీ మిల్లర్లు బిల్డింగ్ చేయడానికి ముందుకు రాకపోవడంతో సంబంధిత అధికారులు ధాన్యం కొనుగోలు ప్రారంభించడం లేదు.ఇదే ఆసరాగా తీసుకున్న దళారులు రైస్ మిల్లర్లు దొడ్డురకం ప్రభుత్వ మద్దతు ధర 2320 సన్న రకాలు 500 బోనస్‌తో కలుపుకొని 2700 ఉండగా వీళ్లు మాత్రం దొడ్డు రకం వడ్లకు 1900,సన్నరకాలు 2700 కొనుగోలు చేస్తున్నారు.తూకం వేసిన వెంటనే రైతులకు డబ్బులు ఇస్తే రెండు శాతం కమీషన్ కట్ చేసుకొని ఇవ్వగా అవసరంలేదనేరైతులకు 20 రోజుల తర్వాత డబ్బులు ఇస్తున్నారు.జిల్లాలో ఇప్పటికీ మల్యాల మండలం కొడిమ్యాల మండలంలో పాటు పలు మండలాల్లో ధాన్యం కేంద్రాలు ప్రారంభం కాలేదు.అలాగే కొన్ని మండలాల్లో గొల్లపల్లి,ఇబ్రహీంపట్నం,మల్లాపూర్ ప్రజల మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైనప్పటికీ ధాన్యం విక్రయాలకై రైతులు కేంద్రాల్లో వార్డులు పోసినప్పటికీ అధికారులు వేయడం లేదని పలు రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.తక్కువ ధరలకే దళారులకు రైస్ మిల్లులకు దాన్యం విక్రయించడం జరుగుతుందని ఇప్పటికైనా అధికారులు కొనుగోలు కేంద్రాలు త్వరగా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైనప్పటికీ రైస్‌మిల్లులకు ధాన్యం అలాట్మెంట్ కాకపోవడం చేత కేంద్రాలలో ధాన్యం తూకం వేయడం లేదు.దీంతో రైతులు చేసేదిలేక తక్కువ ధరలకే దళారులకు రైస్‌మిల్లర్లకు విక్రయిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు జిల్లాలో అన్ని ప్రాంతాల్లో వరిధాన్యం కేంద్రాలు ప్రారంభించడంతో పాటు ప్రారంభమైన కొనుగోలు కేంద్రం వద్ద వెంటనే ధాన్యం తూకం వేసి సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు.

**వరిధాన్యం కేంద్రాలు త్వరగా ప్రారంభించాలి**

**నేరెళ్ల భూమారెడ్డి,రైతు ఐక్యవేదిక జిల్లా కన్వీనర్,జగిత్యాల జిల్లా**



జగిత్యాల జిల్లాలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇప్పటికీ ప్రారంభం కాలేదని కొన్ని ప్రారంభమైనప్పటికీ అనేక ప్రాంతాలలో తూకం వేయడం లేదని రైతులు దాన్యం కేంద్రాల వద్ద ప్రతిరోజు నిరీక్షిస్తున్నారని పేర్కొన్నారు.రెండు రోజుల నుండి కొన్ని ప్రాంతాలలో మాత్రమే తూకం వేశారని పేర్కొన్నారు.అలాగే మల్యాల మండలంతో పాటు పలు గ్రామాల్లో వరిధాన్యం పోసుకోవడానికి స్థలాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం భూమి చదును చేసి ధాన్యం కొనుగోలు కేంద్రంకు ఏర్పాటు చేసి దాన్యం ఆరబోసుకోవడానికి తేమశాతం వచ్చే వరకు రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని పేర్కొన్నారు.

**సన్నరకాలు ఏ పేరు గల దాన్యం కొంటారో ప్రభుత్వం తెలపాలి**

**విక్రమ్‌రెడ్డి,రైతు నాయకులు ధర్మపురి**



ప్రభుత్వం సన్నరకం వరిధాన్యం కొంటామని తెలిపారు.ఏ రకం సన్న రకాలు కొంటారు ఇప్పటికీ తెలియడం లేదు.బయట ప్రైవేట్ వ్యక్తులకు సన్నరకాలు అమ్ముతే ప్రభుత్వం 500 బోనస్ ఇస్తుందా ఎప్పటికీ తెలియదు.ధర్మపురి మండలంలో అనేక ప్రాంతాలలో వరిదాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదు.వెంటనే ధాన్యం కేంద్రాలు ప్రారంభించి ధాన్యం కొనుగోలు చేసి సరఫరా చేయాలని కోరుతున్నాను.

# 80శాతం విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచేలా చర్యలు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - టీచర్లతో కలెక్టర్ తేనేటి విందు**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులలో విద్యా సంవత్సరం ముగిసిన నాటికి కనీసం 80శాతం మంది విద్యార్థులకు కనీస విద్య ప్రమాణాలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన తేనెటి విందులో ప్రభుత్వ టీచర్లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్‌సూచించారు. మన పాఠశాలలో చదివే విద్యార్థులలో కనీసం 80శాతం మేర విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు, మంచి ప్రగతి ఉండే విధంగా చూసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రానున్న రనోజుల్లో ప్రభుత్వ పాఠశాలలో మరిన్ని మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని, పిల్లలకు నాణ్యమైన విద్య అందించడంలో ఎక్కడా వెనుకాడకుండా ఉపాధ్యాయులు పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి మాధవి, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# భూసేకరణ పూర్తిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**మొదటి పేజి తరువాయి...**

శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో భూసేకరణ అంశాలపై అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్-మంచిర్యాల 136 జి 4లైన్ల గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి పెండింగ్ భూసేకరణ త్వరగా ముగిసేలా చూడాలని అధికారులకు సూచించారు. అవార్డ్ పాస్ చేసిన భూసేకరణ కేసులను సంబంధిత జాతీయ రహదారి అథారిటీకి అప్పగించాలని, పెండింగ్‌లో ఉన్న పేమెంట్స్ వివరాలను తెప్పించుకొని త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్‌లను ఆదేశించారు. అనంతరం సింగరేణి సంబంధించి పెండింగ్ ఆర్‌అండ్ఆర్ సమస్యలపై రివ్యూ నిర్వహించి, అధికారులకు కలెక్టర్ పలు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, సింగరేణి భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ శ్రీరాములు, సంబంధిత తహశీల్దార్లు, అధికారులు తదితరులున్నారు.



## ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు
# తెలిపిన మంత్రి శ్రీధర్‌బాబు



**మొదటి పేజి తరువాయి...**

ముఖ్యమంత్రి నివాసంలో కలిసిన ఆయన ముఖ్యమంత్రికి పుట్టిన రోజు శుభాంక్షలు తెలిపి పూల బోకేను అందించారు. ఈ సందర్భంగా మంత్రి వెంట రవాణ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావుతో పాటు పలువురు ఉన్నారు.

# డిఎం షాడో ఎవరు..?

**మొదటి పేజి తరువాయి...**

అందుకే నిజ ప్రతిరూపం కంటే షాడోనే పవర్ ఫుల్ మరి....ఇంతకీ అసలు విషయం ఏమిటి అంటారా....తినేముందు రుచి చూడటం ఎందుకు...అసలు కంటే కోసరు కోసమే ఎక్కువగా యుద్దాలు చేసుకునే రోజులు.... అసలు విషయం ఏమిటంటే కరీంనగర్ పట్టణ సమీపంలోని డీర్ పార్క్ వద్ద ఐఎంఎల్ డిపో ఉంది...అదేనండి కరీంనగర్ జిల్లాలో ఉన్న వైన్స్ షాప్స్,బార్స్ కి అక్కడి నుండే మద్యం సరఫరా అవుతుంది...అంతవరకు బాగానే ఉన్నా...ఐఎంఎల్ డిపో మేనేజర్(డిఎం) ఎప్పుడో ఒకసారి డిపో కి వస్తారు...మిగితా రోజుల్లో ఔట్ సోర్సింగ్ సిబ్బంది, డిఎం అనుచరుడైన ప్రైవేటు వ్యక్తి మాత్రమే అన్ని కార్యకలాపాలు చూసుకుంటూ ఉంటారు....అసలు ఈ డిపోకి ఎంత లిక్కర్ వచ్చింది అనే లెక్కలు ఉండవు...ఎంత మద్యం బయటకు సరఫరా అవుతుంది అని విచారిస్తే ఆ లెక్కలు సరిగా ఉండవు... ఈ తతంగం అంతా డిఎం షాడో కనుసన్నల్లోనే జరుగుతుంది... డిఎం ఫోన్ లో స్పందించరు.. ఆఫీస్ లో ఉండరు ..ఎవరైనా ఇన్ఫర్మేషన్ కోసం వెళ్తే ఆ అధికారి బినామీ నుండి ఫోన్ వస్తుంది.. డిఎం కి ఫోన్ చేశారట కదా సర్ నన్ను మాట్లాడమని, అతనే సమాధానం చెప్తూ ఉండటం గమనార్హం...ముడుపులు ఎవరెవరికి ఎంత వెళ్తున్నాయి అనే వివరాలు తెలియాలంటే పూర్తిస్థాయిలో ఉన్నతాధికారులు విచారణ జరపాల్సి ఉంది. అయితే ఐఎంఎల్ డిపోల నుండి హైదరాబాదులో ఉండే ఉన్నతాధికారుల వరకు అవినీతిలో వాటాలు ఉండడం మూలంగా డిపో మేనేజర్లు ఆడింది ఆట పాడింది పాటగా మారిందనే విమర్శలు సైతం ఉన్నాయి...మద్యం దుకాణాలకు మద్యం కేటాయింపు విషయాల్లోనూ అనధికారికంగా వచ్చే జీరో మద్యం పెద్ద ఎత్తున అంటగట్టి భారీగా ముడుపులు అందుకుంటున్నారని విమర్శలు ఉన్న డిపో పరిసరాల్లోకి ఎవరిని రానీయకపోవడంతో ఎవరికీ సమాచారం లేకుండా పోయింది... దానికి తోడు అనధికారికంగా వచ్చే జీరో మద్యం కు కరీంనగర్ ఐఎంఎల్ డిపో లో స్టిక్కరింగ్ చేస్తుండడంతో సరఫరా చేసే మద్యం అధికారికంగా వచ్చినదా కాదా అనే విషయం ఎవరూ నిర్ధారించలేకపోతున్నాట్లు సమాచారం. ఒక కమిటీ వేసి పూర్తి స్థాయిలో విచారణ జరిపితే నిజానిజాలు బయటకు వస్తాయనీ ప్రజలు చర్చించుకుంటున్నారు.... అబ్కారీ శాఖ ద్వారా మద్యం అమ్మకాలతో ప్రభుత్వానికి అత్యధిక ఆదాయం సమకూరుతుంది. .అటువంటి శాఖలో పనిచేస్తూ కేవలం బాధ్యత రహిత్యంగా డిపో మేనేజర్ షాడో కి బాధ్యతలు అప్పగించడం ఏమిటి అని విమర్శలు సైతం ఉన్నాయి....అసలు ఈ ప్రైవేట్ వ్యక్తి పెత్తనం ఏమిటో ఉన్నతాధికారులు పూర్తి స్థాయిలో విచారణ జరిపోతే నిజానిజాలు తెలుస్తాయి... ఐఎంఎల్ డిపో లో ప్రైవేట్ వ్యక్తి పెత్తనం,ముఖ్యంగా అధికారుల బాధ్యత రహిత్యంపై, ఉన్నతాధికారులు ఎటువంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.





# జిల్లాలో నిషేధిత గుడుంబా స్థావరాలపై ఏకకాలంలో ఆకస్మిక దాడులు

- 18 లీటర్ల గుడుంబా స్వాధీనం...
- 43 లీటర్ల జాగిరి నెలమట్టం...
- 12 మందిపై కేసులు నమోదు.
- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 08, ప్రభాతవార్త

..రాజన్న సిరిసిల్ల జిల్లాలో అక్రమ గుడుంబ కేంద్రాలపై శుక్రవారం రోజున ఉదయం పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రత్యేక టీమ్ లు గా ఏర్పడి జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఏక కాలంలో దాడులు నిర్వహించారని జిల్లా ఎస్పీ అ ఖిల్ మహాజన్ తెలిపారు . ఈ దాడుల్లో 43 లీటర్ల జాగిరి నేలమట్టం చేయడం జరిగిందని 18 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని, 12 మందిపై కేసులు పెట్టడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ప్రభుత్వ నిషేధిత నాటుసారా తయారు చేయడమనేది చట్ట వ్యతిరేకమైన చర్య అని గుడుంబా తాగడం అనేది ఆరోగ్యానికి చాలా హానికరం అన్నారు. గుడుంబా తయారు చేసే విధానం నిబంధనలకు పూర్తి విరుద్ధమని అందులో ఆరోగ్యానికి హాని చేసే యూరియా, మురికి నీరు పటిక బెల్లం వాడడం వలన ఆరోగ్యానికి విపరీతమైన హాని చేస్తుందని , తాగే వారి ప్రాణాలకు ముప్పు కలిగిస్తుందని తెలిపారు. కానీ కొంతమంది ఇవేమీ పట్టించుకోకుండా ప్రభుత్వం పాలసీకి వ్యతిరేకంగా డబ్బులు సంపాదించాలని దురుద్దేశంతో రహస్యంగా ఇండ్ల వద్ద, పంట పొలాల వద్ద, అటవీ ప్రాంతంలలో కలుషిత నాటుసారా తయారు చేస్తూ విచ్చలవిడిగా చట్ట



వ్యతిరేకంగా వ్యవహరితున్నారని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు . ఇలాంటి చర్యలకు పాల్పడే వారి పూర్తి వివరాలు సేకరిస్తున్నామని త్వరలో వారిని కూడా పట్టుకొని చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమం లో పోలీస్ ఆధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సదర్ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

కావటి రాజు

ఓదెల ప్రభాత వార్త. ....



ఓదెల మండల కేంద్రంలో యాదవ సంఘం మండల అధ్యక్షులు కావటి రాజు యాదవ్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసినారు ఈ సందర్భంగా రాజు యాదవ్ మాట్లాడుతూ సదర్ సమ్మేళనానికి ముఖ్యమైన ప్రాధాన్యత ఉంది దీపావళి జరిగిన తర్వాత మూడవ రోజున యమ విదియ అంటారు. ఈరోజు అతి పవిత్రమైన రోజు యమ ధర్మరాజు దున్నపోతుపై తన చెల్లెలిగారైనటువంటి యమునా దేవి వద్దకు వెళతారు అప్పుడు యమునా దేవి ఎంతో ఆప్యాయతతో తన అన్న అయినటువంటి యువధర్మరాజును సాగర స్వాగతం పలికి భోజనానికి ఏర్పాట్లు చేసి కార్యక్రమం ముగిసిన తర్వాత అన్నకు కానుకలు ఇచ్చి పంపుతుంది ప్రతి పండుగకి అక్కాచెల్లెళ్లకి అన్న తమ్ముళ్లు కానుకలు ఇస్తారు కానీ ఈ పండుగకి చెల్లెలి గారే అన్నలకు కానుకలు ఇచ్చే పండుగ ఇది ఒక్కటే మరియు యమునా దేవి యాదవ వంశస్తురాలు కావడం విశేషం ఈ కార్యక్రమం గతంలో నార్త్ ఇండియా లో ఉండేది దీనిని మన హైదరాబాదులో గతంలో నుండి నిర్వహిస్తున్నారు. ఇప్పుడు మొట్టమొదటిసారిగా పెద్దపల్లి జిల్లాలో నిర్వహించడానికి తలపెట్టినారు ఈ కార్యక్రమాన్ని పెద్దపల్లి లోని జెండా చౌరస్తా లో నవంబర్ 10 ఆదివారం సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి పది గంటల వరకు సదర్ సమ్మేళనం జరుగుతుందని యాదవ సంఘం జిల్లా నాయకత్వం ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమానికి జిల్లాలోని అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాల నుండి కులమతారకతీతంగా పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో యాదవ సంఘం మండల అధ్యక్షులు కావటి రాజు యాదవ్ బాయమ్మపల్లి మాజీ సర్పంచ్ తెల్సూరి కొమురయ్య యాదవ్ కొలనూరు మాజీ సర్పంచ్ శంకర్ యాదవ్ బండారి శ్రీను యాదవ్ రాసాల వెంకటేష్ యాదవ్ ఆయుధం సతీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి పేరిట విధ్వంసం... చూస్తూ ఊరుకోం

**- న్యూ ఇండియా పార్టీ నాయకులు**

గోదావరిఖని, ప్రభాతవార్త: .....

అభివృద్ధి పేరుతో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని న్యూ ఇండియా పార్టీ ఉపాధ్యక్షులు వేముల అశోక్ స్థానిక ప్రభుత్వాన్ని దుయ్యబడ్డారు. గోదావరిఖని లక్ష్మీ నగర్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...అభివృద్ధి, షాపింగ్ మాల్స్ నిర్మాణాలు,రోడ్డు వైండింగ్, హైడ్రా, నాలాలపై అక్రమ నిర్మాణాల పేరుతో మొత్తం పట్టణా ప్రజలను చిరు వ్యాపారస్తులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. అసలు ఏ విధమైన ప్రాణాళిక,కౌన్సిల్ తీర్మానాలు బడ్జెట్ కేటాయింపులు లేకుండా ఒక్కొక్క వేదికలో ఒక్కొక్క విధమైన ప్రకటనలు చేస్తూ వారికి తోచిన విధంగా ఇటు నాయకులు అటు స్థానిక ప్రభుత్వ అధికారులు ఇష్టమొచ్చిన రీతిలో ఒక సారి రోడ్డు వైండింగ్ అని ఒకసారి అక్రమ నిర్మాణాలని మొత్తం పట్టణాన్ని కూల్చివేస్తున్నారని అన్నారు. ఇవాళ సామాన్యుడు ఈ ఊర్లో బ్రతికే ఛాన్సే లేకుండా చేస్తున్నారని పేర్కొన్నారు.ఏవో ఏవో కొత్త కొత్త పేర్లతో వచ్చి దేగల్లాగా రాబందుల్లాగా కూల్చివేసిస్తుంటే వారి బతుకులు చితిలమై అన్నమో రామచంద్రా అని ఇవాళ ఊరు కాలైపోతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.దీంతో పక్కనున్న జిల్లాకి పొట్ట చేతిలో పట్టుకొని పారిపోవాల్సి న పరిస్థితి వస్తుందన్నారు. ఎవరికి కూడా ముందస్తు సమాచారం ఇవ్వకుండా కూల్చిన ఆస్తులకు నష్టపోయిన వారికి నష్టపరిహారం చెల్లించకుండా ఉపాధి కల్పించకుండా రోడ్డుపాలు చేస్తున్నారన్నారు. తెలంగాణ హైకోర్టులో స్టేటస్కో లో ఉండగా ఆ భూమి మీద ఏ విధమైన హక్కులు పర్మిషన్లు లేకున్నా కోర్టు ఉత్తర్వులను పరిరక్షించవలసిన ఇటు పోలీసు శాఖ గాని అటు మున్సి పల్ శాఖ కానీ ఇవేమీ పట్టించుకోకుండా ఇలాంటి విధానాలను ఇక్కడ స్థానిక ప్రభుత్వానికి ఈ నాయకులకే చెల్లిందన్నారు.ఇలాంటి తీరును న్యూ ఇండియా పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.న్యూ ఇండియా పార్టీ అభివృద్ధికి ఎప్పుడు కూడా వ్యతిరేకం కాదని ఈ పట్టణానికి కావలసిన




అ భి. వృ ద్ధి గురించి సౌక ర్యాల గురించి 20 ఏళ్ల ముందు చూ పుతో పాటు పడిన ఏకైక పార్టీ న్యూ ఇండియా పార్టీ అని అన్నారు. ఈ పట్టణ వ్యాపారస్తులను ప్రజలను ముప్పు తిప్పలు పెడుతూ ఉంటే చూస్తూ ఊరు కునేది లేద న్నారు. ఇప్ప టికైనా స్థానిక ప్రభుత్వ అది. కారులు స్థానిక ఎమ్మెల్యే మీరు ఇప్పటి వరకు కూల్చిన ఎన్టిపీసీ గ్రీన్ బెల్ట్ బాధితులకైనా కూల్చిన 150 ఇండ్ల బాధితులకు తక్షణమే ప్రతి ఒక్కరికి లక్ష రూపాయలు సహాయం చేసి వారు కోల్పోతున్న ఉపాధికి వారు కోల్పోతున్న ఆస్తులకి లెక్కలు కట్టి వారికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.నష్టపరిహారం ఇవ్వకుండా వారిని ఆదుకోకుండా మేము ఇలాగే చేస్తామని అనుకుంటే మీ ఆటలు సాగనీయమని మీరు ప్రజా వ్యతిరేకతను చూడవలసి వస్తుందని ఈ సందర్భంగా హెచ్చరించారు. డాక్టర్ జై రాజు సర్వర్ పటేల్ విక్రమ్ పాల్గొన్నారు.

# చెంచుకుటుంబాలకు దుప్పట్ల పంపిణీ

కాల్వ శ్రీరాంపూర్, ప్రభాతవార్త :

మండల కేంద్రంలో శుక్రవారంకాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పెద్ద పల్లి ఎమ్మెల్యే విజయరమణారావు జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మండల కేంద్రంలోని చెంచు కుటుంబ సభ్యుల సమక్షంలో కేక్ కట్ చేసిజన్మదిన వేడుకలను జరుపుకున్నారు అనంతరం వారి కుటుంబ సభ్యులకు దుప్పట్లు పంపిణీ చేశారు.మాజీ ఎంపీపీ గోపగాని సార య్య గౌడ్, మండల అధ్యక్షుడు గాదరవేన సదయ్య, మార్కెట్ చైర్మ న్ తిరుపతి రెడ్డి, , దేవేం దర్, రమేష్, , మాజీ జె డ్పిటిసి, మాజీ ఎంపీపీ, మాజీ సర్పం చులు, మాజీ ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

# ఆకతాయి పోకిరీల అట కట్టిస్తున్న జిల్లా షీ టీమ్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల పట్టణ కేంద్రంలో పెద్దబజార్ హనుమాన్ టెంపుల్ వద్ద వచ్చిపోయే మహిళలను వేధిస్తూ ఇబ్బందుకు గురి చేస్తున్నారన్నా సమాచారం మేరకు శుక్రవారం ఉదయం షీ టీమ్ సభ్యులు మఫ్టీలో పెద్దబజార్ లో నిఘా ఉంచి అట్టి వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని షీ టీమ్ అధికారులు తెలిపారు .ఈ సందర్భంగా షీ టీమ్ అధికారులు మాట్లాడుతూ కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సె లింగ్ నిర్వహించడం జరిగిందని అన్నారు. మరల వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా జిల్లా షీ టీమ్ ని సంప్రదించాలని, నేరుగా సంప్రదించలేని వారు షీ టీమ్ నంబర్ 87126 56425 డయల్ 100 కు సమాచారం అందించాలన్నారు.

# రైతుల ఆర్థిక అభివృద్ధికి సహకార సంఘం కృషి....

**- సింగిల్విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి**

ఎల్లారెడ్డిపేట నవంబర్ 8 ప్రభాతవార్త



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎల్లారెడ్డిపేట సంఘ కార్యాలయం నందు అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి గారి చేతుల మీదిగా దీర్ఘకాళిక రుణాలకు సంబందించిన 5గురు రైతులకు గాను 48,50,000/ లక్షల రూపాయలను, నారాయణపూర్, బొప్పాపూర్, వెంకటాపూర్, రాగట్ల పల్లె, ఎల్లారెడ్డిపేట చెందిన రైతులకు చెక్కులను అందజేశారు. వ్యవ సాయ అనుబంధ రంగాలను అభివృద్ధి పరచడం కొరకు దీర్ఘకాళిక రుణాలు పెద్ద ఎత్తున ఎల్లారెడ్డిపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా పంపిణి చేయటం జరుగుతుంది అని ఈ సందర్భంగా అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి తెలియజేసారు.రైతులు ఆర్థిక స్వావలంబన సాదించాలంటే వ్యవసాయం తో పాటు దాని అనుబంద రుణాలు అయిన డైరీ,గొర్రెలు ,పట్టు పురుగులు,కోళ్ళపెంపకం,బోరు మోటార్ పైప్ లైన్, ల్యాండ్ డేవలప్మెంట్, ట్రాక్టర్,హీర్వేస్టర్ లకు సహకార సంఘాలకు ఇచ్చే ధీర్ఘకాలిక రుణాలు వాడుకొని ముందుకు సాగాలని వారు కోరారు.ఈ కార్యక్రమములో.. సెస్ డైరెక్టర్ వరుస కృష్ణ హరి సంఘ డైరెక్టర్లు నేవూరి వెంకట నరసింహారెడ్డి, కోనేటి ఎల్లయ్య , సంఘ సెక్రెటరీ కిషోర్ కుమార్, సిబ్బంది, రైతులు తది తరులు పాల్గొన్నారు.

# విజ్జన్న జన్మదినన సందర్భంగా పండ్ల పంపిణీ.


ఓదెల ప్రభాత వార్త..



ప్రజా బంధువు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు జన్మదినం సందర్భంగా ఓదెల మండలం కేంద్రంలోని ఐకెపి అలాగే సొసైటీ వడ్ల కొనుగోలు సెంటర్లలో కేక్ కట్ చేసి హమాలి కూలీలకు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు మినుగు సంతోష్ వంగ రాయమల్లు యూత్ కాంగ్రెస్ నాయకులు రాచర్ల రాకేష్ అజ్జు మహ్మద్ మాచర్ల రాజు గడిగొప్పుల నరేష్ కనికి రెడ్డి కుమార్ పాల్గొన్నారు

# పట్టభద్రుల ఎన్నికల్లో బీసీలకు అవకాశం కల్పించాలి

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**



త్వరలో జరిగే పట్టభద్రుల ఉపాధ్యాయ నియోజకవర్గాలకు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, కమ్యూనిస్టు పార్టీలు బీసీ అభ్యర్థులకే కేటాయించాలని బీసీ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శికారీ గోపికృష్ణ, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తుమ్మనపెల్లి రాజేంద్రప్రసాద్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు బీసీ వ్యతిరేక వైఖరి మార్చుకోవాలని హెచ్చరించారు. గత అసెంబ్లీ -పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీల అర్థబలం, అంగ బలం అంటూ అగ్రకులాలకు కేటాయించారని అదే పనిగా బీసీలకు అన్యాయం చేస్తూ పోతే సహించ చేది లేదన్నారు. సామాజిక వర్గానికి జనాభా ప్రకారం వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో 56శాతం జనాభా గల బీసీలకు రాజకీయ రంగంలో 14శాతం, ఉద్యోగ రంగంలో 9శాతమే అన్నారు. ఫీజు రియంబర్స్‌మెంట్ స్కీము విధానం సాచురేషన్ పద్ధతిలో ప్రవేశపెట్టి రాష్ట్రాలకు 80మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వ శాఖలలో, ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న 16లక్షల ఉద్యోగ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలన్నారు. కేంద్ర స్థాయిలో 2లక్షల కోట్ల బడ్జెట్ బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, జనాభా లెక్కలలో బీసీ కులాల వారి లెక్కలు సేకరించాలని కోరారు. ఈ డిమాండ్లపై జాతీయ స్థాయి ఉద్యమం చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు.

# కటుకం గణేష్‌కు ఆత్మీయ సన్మానం

**కోరుట్ల, ప్రభాతవార్త**

అంజలి మీడియా గ్రూప్, అందరి టీవీ 10వ వార్షికోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని జాతీయ సేవా రత్న -2024అవార్డును అందుకున్న సామాజికవేత్త రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్‌ను కోరుట్ల స్వేచ్ఛ సాహిత్య-సామాజి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం చేశారు. పట్టణంలోని సి.ప్రభాకర్ గ్రంథాలయంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత 20సంవత్సరాల క్రితం ఎవ్వరికి రక్తం అవసరం ఉన్న రక్తం దొరకక, ఎంతోమంది ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణదాత కటుకం గణేష్ రక్తదాన ఉద్యమాన్ని ప్రారంభించిన తర్వాత రక్తదానంపై యువతతో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడంతో కోరుట్ల పట్టణంలోనే కాకుండా చుట్టపక్కల ప్రాంతాల్లో రక్తం ఇవ్వడానికి యువత ముందుకు వస్తున్నారని వారు పేర్కొన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే కాకుండా హైదరాబాద్ లాంటి పెద్ద పెద్ద నగరాలతో అవసరం ఉన్న వారికి రక్తాని, రక్తదాతలతో ఇప్పించిన గణేష్ ఎన్నో అవార్డులను తీసుకోవడమే కాకుండా జాతీయ స్థాయి సేవారత్న అవార్డును అందుకొని కోరుట్ల పట్టణానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చాడని పలువురు కొనియాడారు. అన్ని దానాల కన్నా రక్తదానం



గొప్పదని, అత్యవసర సమయంలో రక్తదానం చేస్తే వారి ప్రాణాలను కాపాడవచ్చునని, అదే విధంగా అత్యవసర సమయంలో యువత ముందుండి ఎంతో మంది ప్రాణాలు కాపాడాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్వేచ్ఛ, సాహిత్య సామాజిక సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు రాస భూమయ్య, ఉపాధ్యక్షుడు రుద్ర నాగరాజు, సంయుక్త కార్యదర్శి వెంకట నర్సయ్య, కార్యవర్గ సభ్యులు భూపెల్లి నగేష్, సుతారి రాములు, ముల్క ప్రసాద్, రాచకొండ పెద్ద దేవయ్య, సాంబారు మహేష్ పాల్గొన్నారు.

# ఆగ మేఘాల మీద తారు వేసేస్తున్నారు...

**చిగురుమామిడి, ప్రభాతవార్త**



చిగురుమామిడి మండలంలో గత పది రోజుల నుండి జరుగుతున్న రోడ్డు మరమ్మత్తు పనుల్లో భాగంగా ఇప్పటికే ఉన్న డబుల్ రోడ్డుపై ఆగమేఘాల మీద తారు వేస్తున్నారు. గత మే నెలలో కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వరకు ఫోర్ లైన్ పనులు 150 కోట్ల వ్యయంతో ఆర్అండ్‌బీ శాఖ అంచనాలు రూపొందించి రవాణా సౌకర్యాలు మెరుగు పరచాలన్న ఉద్దేశ్యంతో టెండర్లు ఇతర పనులు కూడా త్వరలోనే ప్రారంభం అవుతాయనే ప్రచారం జరుగుతోంది. అయితే ఫోర్ లైన్ మంజూరికి ప్రతి పాదనలతో బాటు, మొదటి, రెండవ దశ పనుల కింద కొన్ని నిధులను ప్రభుత్వం మంజూరు చేసిన విషయం కూడా తెలిసిందే. అలాంటప్పుడు ఫోర్ లైన్ మంజూరు అయినప్పుడు ఇప్పటికే ఉన్న డబుల్ రోడ్డుపై ఎందుకు తారు వేస్తున్నారంటూ ? పలువురు మండల ప్రజలు ప్రభాతవార్త ద్వారా ప్రశ్నిస్తున్నారు. ఇట్టి విషయంపై సంబంధిత ఆర్అండ్‌బీ అధికారులను ప్రభాతవార్త సంప్రదించగా పలు ఆసక్తికరమైన అంశాలు వారు వెల్లడించారు. ఇప్పుడు ప్రస్తుతం జరుగుతున్న 16 కిలోమీటర్ల డబుల్ రోడ్డు 6 కోట్ల తారు పనులు గత సంవత్సరపు రెన్యువల్ పనులని, మొన్నటి వర్షాలు కురవడం కారణంగా పనులను తాత్కాలికంగా ఆపాల్సి వచ్చిందని, అప్పట్లోనే కొండాపూర్ నుండి సుందరగిరి వరకు మూడు కిలోమీటర్ల మేరకు తారు వేశామని, మిగిలిన తారు పనులను కొత్తపల్లి వరకు పూర్తి చేయబోతున్నట్లు వారు తెలిపారు. ఇక ఫోర్ లైన్ పనులు గురించి వారు మాట్లాడుతూ ప్రస్తుతం రెండవ దశ పనుల కింద సుందరగిరి నుండి హుస్నాబాద్ వరకు మాత్రమే 77.20 కోట్ల నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందని, మిగిలిన మొదటి దశ పనులు కొత్తపల్లి నుండి సుందరగిరి వరకు మంజూరు కావల్సి ఉందని, ఫోర్ లైన్ పనులకు సంబంధించిన టెండర్లు, అభ్యంతరాలు, బైపాసులు వంటి అంశాలు సంబంధించిన పూర్తి క్లియరెన్స్ రావాల్సి ఉందని ఆర్అండ్‌బీ అధికారులు అంటున్నారు. ఇక కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వరకు ఫోర్‌లైన్ పనుల్లో భాగంగా చిగురుమామిడి, సుందరగిరి, చిన్న ముల్కనూర్ గ్రామాల్లో బైపాస్ రోడ్లు ఉండబోతున్నట్లు కూడా తెలుస్తోంది. ఇప్పుడు డబుల్ రోడ్డుపై వేస్తున్న తారుకు, ఫోర్‌లైన్ పనులకు ఎటువంటి సంబంధం లేదని, బైపాస్‌లు వస్తే ఈ డబుల్ రోడ్డు కొంత మేరకు ఇలానే ఉండబోతున్నట్లు ఆర్అండ్‌బీ అధికారులు స్పష్టం చేస్తున్నారు. గ్రామాల్లో నుండి ఫోర్‌లైన్ వస్తేనే బాగుంటుందని, గ్రామాల అవతలి నుండి బైపాస్‌లు వేస్తే గ్రామాలు పూర్తిగా కళావిహీనం అవుతాయని, గ్రామాల కళ పట్టుతప్పుతుందని కొందరు వాదిస్తుండగా మరో కొందరు బైపాస్‌లు ఉంటేనే బాగుంటుందని అంటున్నారు. మొన్నటి వరకు రోడ్డుపై గుంతలతో నిత్యం నరకాన్ని చూసిన చిగురుమామిడి మండల ప్రజలు ప్రస్తుతం వేస్తున్న తారుతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**కోరుట్ల, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు, సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆదేశాల మేరకు పట్టణంలోని జువ్వాడి భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బర్త్ డే కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి, స్థానిక శ్రీసాయిబాబా ఆలయంలో రేవంత్‌రెడ్డి పేర ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు నిర్వహించి నిరుపేదలకు ఆహార ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, మండలాధ్యక్షుడు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు నయీం, నాయకులు వసీం, మచ్చ కవిత, మా ్యకల నర్సయ్య, సత్యనారాయణ, రంజిత్‌గుప్తా, వెంకటేష్, ప్రభాకర్, విజయ్, సాయి, రియాజ్, ప్రసాద్, భాస్కర్, మురళి, గంగాధర్, అశోక్, రూపలతలతో పాటూ పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కోరుట్ల వార్త



# మున్సిపల్ ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**



గత మూడు రోజుల నుండి మిషన్ భగీరథ ద్వారా నీటి కుళాయిలకు నీళ్లు రాక చాలా ఇబ్బందులకు పాల్పడుతున్నారు. పట్టణంలోని 3వ వార్డులో బోరు బావి లేక మిషన్ భగీరథ నీళ్లు రాని ప్రాంతాలలో అత్యవసరమైన ఇండ్లలో మున్సిపల్ కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ మున్సిపల్ నీటి ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేశారు.

# వృద్ధుల ఆత్మహత్యల నివారణ పిల్లల బాధ్యత

**కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త**



వృద్ధుల ఆత్మహత్యల నివారణ వారి పిల్లల సామాజిక బాధ్యత అని, ఆత్మహత్యలపై ప్రభుత్వ వివారణ జరిపించాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజీన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్‌కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో కోరుట్ల డివిజన్ సీనియర్ సిటిజెన్స్ కార్యాలయంలో వృద్ధుల ఆత్మహత్యల నివారణ-పిల్లల బాధ్యత అనే అంశంపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల సంపదలను, ఆస్తులను పంచాలని వేధించడం, పోషించక స్వంత ఇళ్ల నుండి వెళ్లగొట్టడం, వృద్ధుల సంరక్షణ గృహాల్లో, అనాథ శరణాలయాల్లో నెట్టడంతో తీవ్ర మానసిక హింసకు గురవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పబ్బా శివానందం, గంటేడి రాజ్‌మోహన్, లక్ష్మీనారాయణ, సైఫొద్దీన్, ప్రకాశ్‌రావు, సాబితలి, గంగారాం, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# గాయపడిన కార్మికులకు మెరుగైన చికిత్స అందించాలి

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**



కోరుట్ల పట్టణంలో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎండి.ఉస్మాన్ అన్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ 6గురు కార్మికులను శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాయపడ్డ కార్మికులకు అయ్యే వైద్య ఖర్చులన్నీ మున్సిపల్ అధికారులే భరించాలని, తక్షణ ఆర్థిక సహాయం అందించాలన్నారు. డ్యూటీలో ఉండి ప్రమాదంలో గాయపడినందుకు వీరికి ఒక్కొక్కరికి రూ. 50వేలు నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీగద్ద దేవదాసు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించిన కలెక్టర్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జిల్లాలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ తెలిపారు.శుక్రవారం రోజున జగిత్యాల రూరల్ మండలంలోని తాటిపెల్లి,జగిత్యాల పట్టణంలో విద్యానగర్‌లో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ సర్వేచేస్తున్న ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులు వివరాలు పక్కాగా నమోదు చేస్తున్నారా అని కలెక్టర్ పరిశీలించారు.సర్వే అయిన ప్రతి ఇంటి గోడపైన ఖచ్చితంగా స్టిక్కర్ అంటించాలని తెలిపారు.పత్రంలో ఉన్న ప్రశ్నలను సరిగ్గా నింపుతున్నారా లేదా అని పామ్‌ను తీసుకొని కలెక్టర్ పరిశీలించారు.ప్రతి ఇంటిలోని మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ ఓపికతో ప్రతి కుటుంబం నుండి స్పష్టత కలిగిన సమాదానాలను సేకరించాలని,సర్వే జరుగుతున్న సమయంలో కుటుంబ యజమానికి వారి వద్ద నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని వారికి అర్థం అయ్యే విధంగా తెలియజేయాలని సూచించారు.నింపిన షెడ్యూల్ ఫారంలోని జాగ్రత్తగా భద్రపరచాలని ఈ డేటా ఇతరులతో ఎట్టి పరిస్తితిలోనూ పంచుకోకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్,జగిత్యాల రూరల్ మండలం స్పెషల్ ఆఫీసర్,నరేష్, జగిత్యాల మున్సిపల్ కమీషనర్ చిరంజీవి, తహాశీల్దార్ శ్రీనివాస్,ఎంపిడివో,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.3

## రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు జగిత్యాల విద్యార్థులు

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

జగిత్యాల మండలం రూరల్ గ్రామానికి చెందిన విద్యార్థులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు జగిత్యాల విద్యార్థులు ఎంపికయ్యారు.ప్రజ్ఞ గ్లోబల్ స్కూల్‌కు చెందిన దుగ్యాల రాఘవ్‌రావు హేమ హాసినిలు శ్రీచైతన్య స్కూల్ విద్యార్థి గౌతం ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించగా ప్రభుత్వ ఓల్డ్ హైస్కూల్ విద్యార్థి జాహిద్‌లు సిల్వర్ మెడల్ సాదించారు.విద్యార్థులను జగిత్యాల యువజన క్రీడా ప్రాంగణంలో జగిత్యాల జిల్లా యువజన క్రీడల అధికారి డాక్టర్ రవికుమార్ అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగిత్యాల పట్టణానికి చెందిన విద్యార్థులు జిల్లాస్థాయిలో విజయం సాధించి రాష్ట్రస్థాయిలో ఎంపిక అవ్వడం అభినందనీయమని వీరు రాష్ట్రస్థాయి నుండి జాతీయ స్థాయిలో పోటీలలో పాల్గొనాలని దానిక తగ్గట్టుగా కృషి చేయాలని ఎంపికైన విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కోచ్‌లు నవీన్‌కుమార్,వంశీకృష్ణ,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఎస్‌జిఎఫ్ఐ రాష్ట్రస్థాయి పోటీలకు జగిత్యాల అకాడమీక్ హైట్స్ స్కూల్ విద్యార్థులు

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర స్థాయి పోటీలకు అకాడమిక్ హైట్స్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు సణుగుల శాన్విత,కమటం ప్రీతంలు ఎంపికయ్యారు.అండర్ 14 చెస్ పోటీలకు 6వ తరగతి విద్యార్థిని సణుగుల శాన్విత ఎంపికయ్యారు.ఈనెల శుక్రవారం నుండి తేది 10 వరకు మేడ్చల్ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌లో ఈ విద్యార్థిని జరిగిన యు-14 స్కేటింగ్ విభాగంలో కమటం ప్రీతం హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల డైరెక్టర్ వెల్మ జీవన్‌రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యా ర్థులను పాఠశాల డైరెక్టర్స్ వెల్మజీవన్ రెడ్డి, వెల్మ నవీన్‌రెడ్డి,గడ్డం రాణి, ఉపాధ్యాయ బృందం, పిఇటీలు తరుణ్, భాస్కర్,పద్మ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



## ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా మూడు పేద కుటుంబాలకు సాయం

ధర్మపురి,ప్రభాతవార్త :



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదినం సందర్భంగా స్థానిక కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఎన్నారైల సహకారంతో 3 పేద కుటుంబాలకు రూ.35 వేలు ఆర్థికసాయం అందించారు.ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సూచన మేరకు కాంగ్రెస్‌పార్టీ నాయకులు తమ ఎన్నారై మిత్రుడు రామడుగు శివకుమార్ సహకారంతో ఇరువురి పేద యువతుల వివాహాలకు రూ.25 వేలు,ఓ మృతుని కుటుంబానికి రూ.10 వేలు సాయం అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్,వేముల రాజేష్,చిలుముల లక్ష్మణ్,జక్కు రవీంధర్,చీపిరిశెట్టి రాజేష్,తదితరులు పాల్గొన్నారు.


## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలంబాట కార్యక్రమం

బీర్‌పూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని చెర్లపల్లి కండ్లపల్లి గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు పొలంబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.పొలంబాట కార్యక్రమానికి విద్యుత్ శాఖ,సహాయ డివిజినల్ ఇంజనీర్ సిందూర్ శర్మ,అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్,సబ్ ఇంజనీర్ రాకేష్,లైన్మెన్ సతీష్ రైతులతో ముఖాముఖి అయి వారికి,కెపాసిటర్ వినియోగం వల్ల వచ్చు లాభాలను,విద్యుత్ ప్రమాదాల నివారణ గురించి అవగాహన కల్పించినారు. మాజీ సర్పంచులు ప్రభాకర్,రవి,రైతులు కొమురెల్లి,రాజేశం,రమేష్,మహేష్,తిరుపతి,అశోక్,రాజేంధం పాల్గొన్నారు.

## అంత్యక్రియల కోసం ఆర్థిక సాయం

ధర్మపురి,ప్రభాతవార్త :



ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామానికి చెందిన కొక్కుల మల్లవ్వ మరణించగా కుటుంబ సభ్యులు అంత్యక్రియల కోసం ఆర్థిక ఇబ్బందులు పడుతుండగా అదే గ్రామానికి చెందిన హెల్పింగ్ హ్యాండ్స్ మిత్రబృందం రూ.6300 సాయం అందించారు.సదరు మిత్రబృందం సభ్యులు అందించిన ఆర్థిక సాయంతో అంత్యక్రియలు నిర్వహించారు.వివిధ సమస్యలతో బాధపడుతున్న కుటుంబాలకు హెల్పింగ్ హాండ్స్ సభ్యులు తమ వంతుగా తోచిన సాయాన్ని అందిస్తుండగా గ్రామస్తులు వారిని అభినందించారు.

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

గొల్లపల్లి,ప్రభాతవార్త :

సిఎం రేవంత్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గొల్లపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు నిశాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల పరిషత్ ఆఫీస్ ముందర కేక్‌కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజా జీవితం యువతకు ఆదర్శమని,తెలంగాణలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడానికి ఆయన కీలకపాత్ర పోషించారని రైతులకు రుణమాఫీ,గృహజ్యోతి కింద 200 యూనిట్లు ఉచిత విద్యుత్,ఉచిత బస్సు సౌకర్యం వంటి పథకాల అమలుతో మహిళల మనసులో నిలిచాడన్నారు. మార్కెట్ చైర్మన్,వైస్‌చైర్మన్ భీమ సంతోష్,పురపాటి రాజిరెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పురంశెట్టి గౌతం,నేరెళ్ల మహేష్,ఒర్సు విజయ్,చిర్ర దిలీప్,చెవులమద్ది గంగాధర్, విక్రం,మాజీ సర్పంచులు,మాజీ ఉపసర్పంచ్లు కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## ఘనంగా సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

బుగ్గారం,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో అద్యక్షులు వేముల శభాష్ ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.సందర్భంగా కేక్‌కట్ చేసి కాంగ్రెస్‌పార్టీ శ్రేణులతో పాటు ప్రజలు నోరు తీపి చేసుకున్నారు.ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్ సహాకారంతో వచ్చిన సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను అధ్యక్షులు వేముల సుబాష్ చేతులమీదుగా లబ్దిదారులకు ఇంటికి వెళ్లి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నగునూరి నర్సాగౌడ్,కొడిమ్యాల రాజన్న,కస్తూరి మల్లేష్,మరిపెల్లి రవీంధర్‌రెడ్డి,నంది తిరుపతి,నాయకులు,ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ రికార్డ్ నెలకొల్పిన శ్రీచైతన్య

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



భారతదేశంలో ప్రముఖ విద్యా సంస్థలలో పేరు ప్రఖ్యాతి పొందిన శ్రీచైతన్య విద్యా సంస్థలు మరో మైలురాయిని అధిగమించాయని శ్రీచైతన్య ప్రిన్సిపల్ జగిత్యాల బ్రాంచ్ సచిన్ అన్నారు.ఆయన మాట్లాడుతూ శ్రీచైతన్య పాఠశాలలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సూపర్ హ్యాట్రిక్ వరల్డ్ రికార్డ్ ఈవెంట్‌లో దేశంలోని పదివేల మంది విద్యార్థులు పాల్గొని మూడు గంటల్లో 600 మ్యాథ్స్ ఫార్ములాలు ఏకకాలంలో పఠించి ప్రపంచ రికార్డు సృష్టించారు.ఈ విద్యార్థులలో మూడు నుంచి 10 సంవత్సరాల వయస్సున్న వారే కావడం విశేషమని ఇది ఒక శ్రీచైతన్య అద్యాపకుల శిక్షణకు నిదర్శనమని విద్యార్థులను ఉపాధ్యాయులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎజిఎం ముద్రకోల రాజు,కోఆర్డినేటర్‌లు నాగరాజు,సరిత, మమత,డీన్ శ్రీనివాస్,ఇంచార్జ్లు కిరణ్,స్వాతి,కీర్తన,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే హామీతో మంచినీళ్ల మోటార్ ఏర్పాటు

బీర్‌పూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని తాళ్ల ధర్మారం గ్రామంలో మంచినీళ్ల బావి మోటర్ కాలిపోయి మిషన్ భగీరథ నీళ్లు రాక గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయం ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే సూచన ,హామీతో మండల ఎంపిడివో దృష్టికి తీసుకెళ్లగా శుక్రవారం రోజు కొత్త మోటార్ ఏర్పాటు చేసి నీళ్లు ఇవ్వడం జరిగింది.గ్రామ ప్రజలు నీళ్లు రాక ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని తక్షణం స్పందించినందుకు గాను మంచినీళ్లు వచ్చేలా సహకరించిన గ్రామ ప్రజాప్రతినిధులకు పంచాయతీ సెక్రెటరీ,ఎంపిడివో,ఎమ్మెల్యేకు గ్రామ ప్రజల అభినందనలు ధన్యవాదాలు తెలియజేశారు.



# మొక్కల రక్షణకు చర్యలు



**- మున్సిపల్ కమిషనర్ మోహన్**

**మెటుపల్లి, ప్రభాతవార్త:**

మొక్కల రక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా చర్యలు తీసుకోవాలని,పచ్చని చెట్ల వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంది అని మున్సిపల్ కమిషనర్ మోహన్ అన్నారు. వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలో నేషనల్ హైవే రోడ్డులో డివైడర్ పై నాటిన మొక్కలకు ట్యాంకర్ ద్వారా నీరు పట్టడం , కుప్ సింగ్ కుంట పార్కులో గడ్డి కటింగ్ పనులను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు ఇంటి ముందర ఉన్న స్థలంలో మొక్కలు నాటాలని, నాటిన మొక్కలకు ప్రతిరోజు నీరు పోసినచో..చెట్టు వల్ల నీడ, కావలసినంత ఆక్సిజన్ లభిస్తాయని పేర్కొన్నారు. నేషనల్ హైవే డివైడర్లపై ఎప్పటికప్పుడు గడ్డిని తొలగిస్తూ చెట్లను గుండ్రంగా కటింగ్ చేస్తూ సర్వ సుందరంగా తీర్చిదిద్దుతున్నామని, కుప్ సింగ్ కుంట పార్కులో గడ్డిని కటింగ్ చేస్తూ మొక్కలను గుండ్రంగా కటింగ్ చేస్తున్నామని , పార్కులో వాకింగ్ చేయడానికి ఫుట్ పాత్ ఏర్పాటు చేయడం జరిగిందని , పార్క్ లో ఉదయం 5 గంటల నుండి 10 గంటల వరకు, సాయంత్రం ఐదు గంటల నుండి 8 గంటల వరకు తెరిచి ఉండబడునని ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ , ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, నిజాం, అశోక్, నరేష్ పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**మెటుపల్లి,ప్రభాతవార్త:**

పట్టణంలో ని శాస్త్రి చౌరస్తా పాత బస్టాండ్ వద్ద మెట్టుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం సీఎం ఏనుముల రేవంత్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని కేక్ కట్ చేసి,ఘనంగా సంబరాలు జరుపుకున్నారు .ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరు మహేందర్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకుల లింగారెడ్డి ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి రాంప్రసాద్ ,పూదారి నర్సా గౌడ్, కో ఆప్షన్ మాధవరెడ్డి ,యూత్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్ ,బత్తుల భరత్ ,పాలెపు నీలా, ముఖి0, షకీల్ ,కైలాస్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎను ముల రేవంత్ రెడ్డి 54 వ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం టీ పీసీసీ నాయకులు మాజీ సర్పంచ్ కొమిరెడ్డి లింగారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిల పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి జన్మదిన కార్యక్రమాన్ని జరుపుకోవడం కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందని 9 నెలల పరిపాలనలో ఇచ్చిన హామీలను సాధ్యమైనంత వరకు నెరవేర్చిన ఘనత రేవంత్ రెడ్డికి దక్కుతుందని కొనియాడారు ఇకముందు మరిన్ని కొత్త పథకాలుతో ప్రజలకు సేవ సేవ చేస్తామని నాయకులు కొమిరెడ్డి లింగారెడ్డి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్



నాయకులు సందిళ్ల మల్లేష్ పటేల్ పట్టణ మాజీ అధ్యక్షులు ఖమ్మం నాగరాజు 11వ వార్డు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏశాల రాజారెడ్డి మరియు ఎన్ ఎస్ యూ ఐ యూత్ సభ్యులు కాంగ్రెస్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు

## ఐఎంఏ తెలంగాణ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్‌గా వెంకటరెడ్డి

**మెటుపల్లి అర్బన్, ప్రభాతవార్త:**



ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తెలంగాణ స్టేట్ నిర్వహించిన ఎలక్షన్ లో మెట్పల్లి పట్టణానికి చెందిన డాక్టర్ ముత్యాల వెంకటరెడ్డి (అన్నమయ్య హాస్పిటల్) రెండవ సారి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వర్కింగ్ కమిటీ మెంబర్ గెలుపొందినారు.. వారిని మెట్పల్లి పట్టణానికి చెందిన పలువురు డాక్టర్లు మరియు ప్రముఖ నాయకులు ,ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పలు గ్రామాలలో సీపీఆర్‌పై అవగాహన

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

రోడ్డు భద్రతలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గంభీరావుపేట మండల కేంద్రంలో శుక్రవారం సీపీఆర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. స్థానిక గాంధీ చౌక్ ఆవరణలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు గుండెపోటుకు సంబంధించి సీపీఆర్ విధానంపై తీసుకోవల్సిన పలు జాగ్రత్తలపై ప్రయోగాత్మకంగా ప్రజలకు అవగాహన కల్పించారు. గుండెపోటు వచ్చినప్పుడు సీపీఆర్ విధానంతో చేయాల్సిన పద్ధతిని వివరించారు. పలు సూచనలు సలహాలు అందించారు. కార్యక్రమంలో వైద్యాధికారి వేణుగోపాల్‌రెడ్డి, ఎస్సై శివకుమార్, సీహెచ్ఓ రమేష్, ఏఎస్సై శ్రీనివాస్‌రెడ్డితో పాటు వైద్య మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. మండల పరిధిలోని గోరంటాల, రాజేశ్వర్‌రావునగర్‌లలో సీపీఆర్‌పై అవగాహన సదస్సులు నిర్వహించారు.



## గౌడ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గొల్లపల్లి రామా గౌడ్

**మల్లాపూర్, ప్రభాతవార్త:**



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గొల్లపల్లి రామా గౌడ్ ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు కోడూరి పరశురామ్ గౌడ్ ప్రకటించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రంలో శుక్రవారం జరిగిన సంఘ సమావేశంలో ఈ మేరకు నిర్ణయించినట్లు ఆయన ప్రకటించి నియామక పత్రం అందించారు. రామా గౌడ్ గతంలో మల్లాపూర్ మండల పరిషత్ ఉపాధ్యక్షులుగా, గౌడ సంఘ సభ్యులకు సేవలు అందించడంలో ముందున్నారని, ఆయన సేవలను రాష్ట్రస్థాయిలో ఉపయోగించుకోవాలని భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రామ గౌడ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన సంఘ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘ సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు చర్లపల్లి రాజేశ్వర్గౌడ్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు చెట్ల చంద్రం గౌడ్, కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షులు ఏపూరి శ్రీనివాస్ గౌడ్, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, కోరుట్ల మండలాల అధ్యక్షులు బండి లింగస్వామి గౌడ్, నేరెళ్ల సుభాష్ గౌడ్, రాజలింగం గౌడ్, నాయకులు గంగాధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శని, ఆదివారాల్లో ఓటరు నమోదు సన్నాహక దినములు

**కోరుట్ల, ప్రభాతవార్త**

జనవరి 1, 2025నాటికి 18ఏండ్లు నిండుతున్న యువకులు, ఇప్పటి వరకు ఓటరుగా నమోదు కానీ ఆ పై వయస్సు వారు అందరు ఓటర్ గుర్తింపు కార్డు పొందడం కోసం ఈ నెల 9, 10వ తేదిల్లో స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ కిషన్ తెలిపారు. మండలంలోని 89పోలింగ్ స్టేషన్‌ల వద్ద ఉదయం 10గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ఓటర్ లిస్టుతో సహా బూత్ లెవల్ అధికారులు అందుబాటులో ఉంటారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# మెట్‌పల్లి వార్త



**ఇబ్రహీంపట్నం, మల్లాపూర్**

## పండ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :**



తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా డబ్బా మాజీ ఉపసర్పంచ్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ భూస రాజేశ్వర్ మండలంలోని డబ్బా ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు పండ్లను పంపిణీ చేశారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేశారు. అలాగే మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో సింగిల్ విండో చైర్మన్ బాస శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గంగాధర్, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పొనకంటి వెంకట్, కిషన్ సెల్ మండల అధ్యక్షులు క్యాతం తిరుపతిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, లోక నరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :**



రైతులు ఆర్థిక ఎదగటం తోపాటు, వారు పండీచిన పంటను వారే నేరుగా విక్రయించుకునేందుకు ఏర్పాటు అయిన రైతు ఉత్పతుల (పార్మర్ ప్రోడ్యుసింగ్ ఆర్గనైజేషన్) అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమిటీ మండలం లోని వర్షకోండ గ్రామంలో శుక్రవారం మార్కెట్ వైస్ చైర్మన్ ఎలాల వెంకటరెడ్డి, పార్మర్ ప్రోడ్యుసింగ్ ఆర్గనైజేషన్ సభ్యులు రాధరపు దేవదాస్, మాజీ సహకారసంఘ చైర్మన్ కుంబాల రాజారెడ్డి లు ప్రారంభించారు. అనతరం మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అమ్మీ మెసపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రలలో విక్రయించి ఎ గ్రేడ్ ధర 2320, బిగ్రెడ్ ధర 2300 క్వింటాలుకు పోందలన్నారు. ఈకార్యక్రమంలో యఫ్ పి ఓ సిఇఓ శ్రీధర్, అదికారి సుంకె పావనీ, నాయకులు దోమకొండ చినరాజన్న, దొంతుల తుకారం, బాయి లింగారెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**మెట్పల్లి అర్బన్ ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎను ముల రేవంత్ రెడ్డి 54 వ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం టీ పీసీసీ నాయకులు మాజీ సర్పంచ్ కొమిరెడ్డి లింగారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిల పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి జన్మదిన కార్యక్రమాన్ని జరుపుకోవడం కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందని 9 నెలల పరిపాలనలో ఇచ్చిన హామీలను సాధ్యమైనంత వరకు నెరవేర్చిన ఘనత రేవంత్ రెడ్డికి దక్కుతుందని కొనియాడారు ఇకముందు మరిన్ని కొత్త పథకాలుతో ప్రజలకు సేవ సేవ చేస్తామని నాయకులు కొమిరెడ్డి లింగారెడ్డి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు సందిళ్ల మల్లేష్ పటేల్ పట్టణ మాజీ అధ్యక్షులు ఖమ్మం నాగరాజు 11వ వార్డు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏశాల రాజారెడ్డి మరియు ఎన్ ఎస్ యూ ఐ యూత్ సభ్యులు కాంగ్రెస్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు

# స్కానింగ్ సెంటర్లను ఆకస్మిక తనిఖీ చేసిన వైద్యాధికారులు

సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 08, ప్రభాతవార్త :

జిల్లా కేంద్రంలోని స్కానింగ్ సెంటర్ లను వైద్యశాఖ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వసంతరావు ఆధ్వర్యంలో ఆల్ఫ్రెడ్ డిప్యూటీ డిఎం హెచ్ ఓ డాక్టర్ అంజలి సిరిసిల్ల పట్టణంలో గల పి సి పి ఎన్ డి టి స్కానింగ్ సెంటర్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు . ఈ తనిఖీల్లో భాగంగా స్కానింగ్ సెంటర్ల డాక్టర్లకు మరియు నిర్వాహకులకు ఒక ఆడ ఇద్దరు ఆడ రిజిస్టర్ లను మెయింటెనెన్స్ చేయాలని, ఫామ్ ఆఫ్ ఆడిట్లో రేడియాలజిస్ట్, దీబీవీ డాక్టర్ల రెండు చోట్ల సంతకాలు ఉండాల న్నారు. స్కానింగ్ మిషన్లను స్కానింగ్ రూమ్ లోనే ఉంచాలని, డెలివరీ చేసి హాస్పిటల్ లో సిజేరియన్ రిజిస్టర్, ఎంటిపి రిజిస్టర్ లను తనిఖీ చేశారు . పి సి పి ఎన్ డి టి బ్యానర్లను స్కాన్ సెంటర్లలో, రిసెప్షన్ సెంటర్ దగ్గర ఉంచాలని లింగనిర్ధారణ చేయకూడదని హెచ్చరించారు . ఈ



కార్యక్రమంలో డిప్యూటీ డెమో రాజ్ కుమార్, సి హెచ్ ఓ బాలచంద్రంలు పాల్గొన్నారు.

## పంచాయితీ కార్యదర్శి కుటుంబానికి పరామర్శ

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామ పంచాయితీ కార్యదర్శిగా పనిచేస్తున్న బడుగు సంపత్ యొక్క కుమారుడు గురువారం రోజున అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న మండల పరిషత్ అధికారులు శుక్రవారం రోజున వారి నివాసం మల్లంపల్లిలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి, మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని ఓదార్చి ప్రగాడ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. ఇందులో ఎంపిడీఓ బి మధుసూదన్, ఎంపీఓ రాజశేఖర్‌రెడ్డి, సూపరింటెండెంట్ ఎండి ఖాజా మోయినుద్దీన్, మండల పరిషత్ సిబ్బంది, చిగురుమామిడి మండలంలోని వివిధ గ్రామాల పంచాయితీ కార్యదర్శులు అజయ్‌కుమార్, రమేష్, నవాబుపేట గ్రామస్థులు బోయిని బాబు, బోయిని ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి డీఎస్పీ గా రాములు

మెటుపల్లి, ప్రభాతవార్త;

మెటుపల్లి నూతన డిఎస్పీ గా రాములు ను నియమిస్తూ పోలీసు ఉన్నతాధికారులు శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. ప్రస్తుతం మెటుపల్లి డిఎస్పీ గా ఉన్న ఉమామహేశ్వర రావును హైద్రాబాద్ డిజిపి కార్యాలయానికి బదిలీ చేశారు. ఆయన స్థానంలో ములుగు జిల్లా డీసీఆర్బి డిఎస్పీగా పనీ చేస్తున్న రాములును మెట్ పల్లి డిఎస్పీగా బదిలీ చేశారు.

## మజీద్ అభివృద్దికి ఎస్‌డిఎం నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణ జోహార మజీద్ అభివృద్ధి పనులకు గతంలో 5 లక్షలు ఎస్‌డిఎఫ్ నిధులు మంజూరు చేయగా ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ శుక్రవారం 4 లక్షల 64 వేల రూపాయల విలువగల చెక్కును జోహార మజీద్ వద్ద మజీద్ కమిటీ సభ్యులకు చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు గిరి నాగభూషణం,అబ్దుల్ ఖాదర్ ముజాహిద్,దుమాల రాజ్‌కుమార్,మైనార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

భీమారం,ప్రభాతవార్త :

భీమారం మండల కేంద్రంలో ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్‌కట్ చేశారు.నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ దేవుని ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. జిల్లా నాయకులు నీరటి మల్లేశం,ఉరుమడ్ల లక్ష్మణ్,ఉపాద్యాక్షులు పుప్పాల కొమురయ్య,బిసి సెల్ అధ్యక్షులు ముంజ కిషన్,సీనియర్ నాయకులు మాజీ సర్పం చ్‌లు తేలు నరేష్,లచ్చునాయక్,ఉత్కం శంకర్‌గౌడ్,కాంగ్రెస్‌పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ ఒకరికి రెండు రోజుల ట్రాఫిక్ విధులు నిర్వహించాలని శిక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ ఒకరికి సామాజిక సేవలో భాగంగా రెండు రోజుల ట్రాఫిక్ విధులు నిర్వహించాలని శిక్ష విధిస్తూ పెద్దపల్లి న్యాయమూర్తి మంజూల తీర్పు ఇచ్చారని పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్ తెలిపారు. వాహనాల తనిఖీల్లో మద్యం సేవించి పట్టుబడ్డ 20 మందిని పెద్దపల్లి ట్రాఫిక్ పోలీసులు స్థానిక కోర్టులో హాజరు పరచగా, వారిని విచారించిన న్యాయమూర్తి మంజూల 20 మందికి 23వేల రూపాయల జరిమానా విధించారని తెలిపారు. అత్యధికంగా మద్యం సేవించి వాహనం నడిపిన కమాన్‌పూర్‌కు చెందిన ఇందారపు రమేష్‌కు 500 రూపాయల జరిమానాతోపాటు సామాజిక సేవలో భాగంగా రెండు రోజుల పాటు ట్రాఫిక్ విధులు నిర్వహించాలని తీర్పు ఇచ్చారు. శని, ఆదివారాల్లో రమేష్‌ను ట్రాఫిక్ విధుల్లో ఉపయోగించుకోవాలని ట్రాఫిక్ పోలీసులను ఆదేశించారని చెప్పారు.

## కార్మిక కుటుంబాలకు తాగునీటి సరఫరాలో సింగరేణి నిర్లక్ష్యం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



గత వారం రోజులుగా యైటింక్లయిన్‌కాలనీలోని కార్మిక కుటుంబాలకు నీటి సరఫరా సక్రమంగా జరగక కార్మిక కుటుంబాలు అనేక అవస్థలు పడుతున్న సింగరేణి ఆర్జీ 2 యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మూడు, నాలుగు రోజులకు ఒకసారి నీటి సరఫరా జరుగుతుందని, సంబంధిత విభాగం టెక్నిషియన్స్ లేక రిటర్న్ వాల్‌లలో, పంపులు రిపేర్లు చేయలేక ఇబ్బందులకు గురవుతున్నారని, టెక్నిషియన్ రిటైర్ అయి మూడు నెలలు అవుతున్న మరో టెక్నిషియన్‌ను నియమించకపోవడం వల్ల నీటి సరఫరాకు సంబంధించిన పైప్‌లైన్లు, పంపులు సమయానికి రిపేరు చేయలేకపోతూన్నరని, దీంతో కార్మిక కుటుంబాలు తీవ్ర నీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. సివిల్ డిపార్ట్‌మెంట్‌కు టెక్నిషియన్, వాల్వ్ ఆపరేటర్, పంప్ ఆపరేటర్, సిబ్బందిని నియమించి, పరిశుభ్రమైన నీటిని సరఫరా చేయాల్సిన బాధ్యత సింగరేణి ఆర్జీ 2 యాజమాన్యంపై ఉందని అన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్, మినిమం వేజెస్ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు సింగరేణి ఆర్జీ 2 ఐఎన్‌టియుసి ఆఫీస్‌లో, అన్ని గనులు, విభాగాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా జనరల్ సెక్రటరీ ఎండి.అక్రమ్, శంకర్ నాయక్ హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. తెలంగాణ అభివృద్ధి, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దశరథం గౌడ్, మారెల్లి రాజిరెడ్డి, గుండేటి రాజేష్, మార్కండేయ, కర్క శ్రీనివాస్, ఆకుల రాజయ్య, లక్ష్మణ రావు, యాదగిరి తిరుపతి, మార్క రాజు, సునీత, అనుము రాములు, అప్సర్, అజయ్, రాకేష్ తదితరులున్నారు.







## రుక్మిణి వేణుగోపాలస్వామిని దర్శించుకున్న ఆది శ్రీనివాస్

సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 08, ప్రభాతవార్త



సిరిసిల్ల పట్టణ పరిధిలోని చిన్న బోనాలలో శ్రీ రుక్మిణి వేణుగోపాల కృష్ణ స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు..స్వామివారిని దర్శించుకుని ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గడ్డం నర్సయ్య, సంగీతం శ్రీనివాస్, సూర దేవరాజ్, గోలి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు,

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు


తంగళ్ళపల్లి ప్రభాతవార్త..



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్ జే టోనీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోని మాట్లాడుతూ ప్రజానాయకుడు, ప్రజా సేవకుడు,అవినీతి,దోపిడీ పై నిరంతరం శ్రమిస్తున్న శ్రామికుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు.సంక్షేమం,అభివృద్ధి సమపాళ్ళలో నడిపిస్తూ ప్రజా పాలన అందిస్తున్న జన నాయకుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింగం గౌడ్,ఏఎంసి డైరెక్టర్లు పొన్నాల పరశురాములు,ఆరెపల్లి బాలు,మండల నాయకులు లింగాల భూపతి,బైరినేని రాము,కటకం రాజు,పొన్నం లక్ష్మణ్,జూపల్లి రాజేశ్వరరావు,కొత్త రవీందర్,పెద్దూరు తిరుపతి,మునిగల రాజు,మచ్చ శ్రీనివాస్,మిరల శ్రీనివాస్ యాదవ్, చెన్నమనేని ప్రశాంత్, గుగ్గిల శ్రీకాంత్,కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు హారిక రెడ్డి,లింగం రాణి,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ ను కలిసిన జిల్లా అధ్యక్షుడు బుస్సా దశరథం

సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 08, ప్రభాతవార్త



ఆర్యవైశ్య రాష్ట్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ కాల్వ సుజాతను రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు బుస్సా దశరథం కలిశారు. శుక్రవారం హైదరాబాదులో కార్పొరేషన్ కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా సుజాతను కలిసి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి చిత్రపటాన్ని, లడ్డు ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన కల్గి ఉండడం.. ప్రతి మనిషి జీవితంలో మేలు చేస్తుంది

### సివిల్ కోర్టు న్యాయమూర్తి

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** సమాజంలో జీవించే ప్రతి పౌరుడు చట్టాల పట్ల అవగాహన కల్గి ఉండాలని, దాని వల్ల ప్రతి మనిషి జీవితానికి ఏదో ఒక నాడు మేలు జరుగుతుందని హుజురాబాద్ కోర్టు సివిల్ జడ్జి, లోక్ అధాలత్ చైర్మన్ పిబి కిరణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని న్యూ శాతవాహన హైస్కూల్‌లో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సివిల్ జడ్జి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ రేపటి భావితరాల పౌరులైన విద్యార్థినీ, విద్యార్థులకు విద్యతో పాటు చట్టాల పట్ల అవగాహన కల్గి ఉన్నప్పుడు, నేరాలు తగ్గుతాయని ఆయన అన్నారు. ఈ పరిణతి వల్ల ఒక పనిచేస్తే.. ఎది తప్పు, ఎది ఒప్పు, అని తెలిసినప్పుడు దాని ద్వారా మనకు శిక్ష పడుతుందని అవగాహన ఉన్నప్పుడు ప్రతి వ్యక్తి తప్పు చేయడానికి వెనుకాడుతాడని ఆయన అన్నారు. నేడు దేశంలో ప్రతి వ్యక్తి స్వేచ్ఛగా జీవిస్తున్నాడంటే ఎన్నో చట్టాలు వారికి అండగా ఉన్నాయన్న విషయం తెలుసుకోవాలని కిరణ్‌కుమార్ అన్నారు. బాల, బాలికల రక్షణకు అనేక చట్టాలు ఉన్నాయని, వాటిని తెలుసుకోవడం వల్ల పిల్లలు వివక్ష నుండి బయట పడుతారని అన్నారు. బాలికలు మేజర్ కావాలంటే 18 సంవత్సరాలు నిండాలని, బాలురు మేజర్ కావాలంటే 21 సంవత్సరాలు నిండాలన్న విషయం ప్రతి ఒక్కరికి తెలిసి ఉండాలన్నారు. అనంతరం ప్రిన్సిపల్, జూనియర్ సివిల్ జడ్జి పాలడుగు అలేఖ్య మాట్లాడుతూ విద్యనభ్యసించే సమయంలో బాలికలు తమ హక్కులను కాపాడుకోవాలని, బ్యాడ్ టచ్, గుడ్ టచ్ గురించి తెలియాలన్నారు. బాలికల అభివృద్ధి కోసం




అనేక చట్టాలు ఉన్నాయని, వాటి ద్వారా బాలికల అభివృద్ధికి అవి తోడ్పడుతాయని అలేఖ్య వివరించారు. మైనర్ బాలికలపై ఎలాంటి అఘూయిత్యాలు జరిగిన, ఫోక్సో చట్టం వారిని రక్షిస్తుందని అమె అన్నారు. అలాగే మహిళల అభివృద్ధి, రక్షణ కోసం సైతం చట్టాలు ఉన్నాయని, వాటిని గురించి, ప్రతి మహిళ తెలుసుకోవల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో నిత్యం జరిగే మంచి, చెడులను తెలుసుకున్నప్పుడే భవిష్యత్తు బాగుంటుందని ఆమె అన్నారు. బాలికలు సైతం అవకాశాలను అందిపుచ్చుకుని, గొప్పవారుగా ఎదగాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోస్కుల శ్రీనివాస్, పాఠశాల కరస్పాండెంట్ వకుళాభరణం వెంకటేశ్వర్లుతో పాటు పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

**కోరుట్ల, ప్రభాతవార్త :** కథలాపూర్ మండలంలోని సిరికొండ, బొమ్మెన గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ధాన్యం ఎంత మొత్తంలో వస్తుందని, ధాన్యానికి సంబంధించిన తేమ ఏ విధంగా ఉందని పరిశీలించారు. అలాగే ధాన్యాన్ని తీసుకొని దాని మ్యాచర్ ఏ విధంగా ఉంది అని తనిఖీ చేయగా, సంబంధిత ఏఈఓను కేంద్రం ఏ విధంగా నడుస్తుందని తెలుసుకున్నారు. ధాన్యం కుప్పలు మ్యాచర్ వచ్చిన వెంటనే తూము వేసి రైస్‌మిల్లకు తరలించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని, తేమ వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు వేగవంతంగా కొనుగోలు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ జివాకర్‌రెడ్డి, తహశీల్దార్ వసంత, డీఆర్డీఓ రఘువరణ్, జిల్లా




పౌరసరఫరాల అధికారి జితేందర్‌రెడ్డి, జిల్లా మేనేజర్ జితేందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సబ్ కమిటీలు చురుకుగా పని చేయాలి

### మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం గొడుగు కింద కొనసాగే జర్నలిస్టుల ఆరోగ్య,ఇళ్లస్థలాల,మహిళా సంక్షేమ,దాడుల వ్యతిరేక,సోషల్ అండ్ డిజిటల్ మీడియా,గ్రామీణ విలేకరుల సంక్షేమ,భావ స్వేచ్ఛ మేగజైన్ సబ్ కమిటీలు అంకితభావంతో చురుకుగా పనిచేయాలని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్,ఇండియన్ జర్నలిస్టుల యూనియన్ జాతీయ అధ్యక్షులు,టియూడబ్ల్యూజె సలహాదారు కె.శ్రీనివాస్‌రెడ్డి సూచించారు.శుక్రవారం నాడు బషీర్ బాగ్‌లోని టీయూడబ్ల్యూజె కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ అధ్యక్షతన జరిగిన సబ్ కమిటీ బాధ్యుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఆయా కమిటీలు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ యూనియన్ పట్ల జర్నలిస్టుల్లో విశ్వాసాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని శ్రీనివాస్‌రెడ్డి సూచించారు.జర్నలిస్టులకు ఆరోగ్య పథకం రూపకల్పనకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఆ పథకం ప్రవేశపెట్టేంత వరకు నిమ్స్ ఆసుపత్రిలో జర్నలిస్టులు ఆరోగ్య సేవలు పొందాలని ఆయన తెలిపారు.ఇళ్ల స్థలాలకు నోచుకోని జర్నలిస్టుల సమగ్ర సమాచారాన్ని సేకరించేందుకు హౌసింగ్ కమిటీ కృషి చేయాలన్నారు.ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి




కె.రాంనారాయణ,ఐజెయు కార్యదర్శి వై.నరేందర్‌రెడ్డి,ఆరోగ్య కమిటీ సలహాదారు డాక్టర్ ధనుంజేయ,కన్వీనర్ ఎ.రాజేష్,హౌసింగ్ కమిటీ కన్వీనర్ వివి.రమణ,మహిళా కమిటీ కన్వీనర్ పి.స్వరూప,గ్రామీణ విలేకరుల కమిటీ కన్వీనర్ గుడిపల్లి శ్రీనివాస్‌లతో పాటు ఆయా కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

# పశు వైద్యశాలల ద్వారా సమర్థవంతమైన సేవలు అందించాలి

### టాయిలెట్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలి

### విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

### రాజన్న సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝ పశుసంవర్ధక శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష

**సిరిసిల్ల బ్యూరో , నవంబర్ 08, ప్రభాతవార్త :** జిల్లాలో ఉన్న పశు వైద్యశాలల ద్వారా సమర్థవంతంగా సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులతో పశుసంవర్ధక శాఖ పై సమీక్ష నిర్వహించారు. ఈ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్న పశు వైద్య ఆసుపత్రులలో సిబ్బంది అందుబాటులో ఉంటూ అవసరమైన వైద్య చికిత్సలు పశువులకు సకాలంలో అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పశు వైద్యశాలలో విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే తగు చర్యలు తీసుకోబడతాయని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలోని పశు వైద్యశాలలో టాయిలెట్స్ లేవని అధికారులు తెలుపగా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ ప్రతిపాదనలు సమర్పించాలని మంజూరు చేస్తామని పేర్కొన్నారు. జిల్లాలో అక్టోబర్ 25 నుంచి జరుగుతున్న 21వ అఖిల భారత పశు గణన కార్యక్రమం సందర్భంగా వీధి కుక్కలు, ఇతర పశువుల వివరాలను కూడా సేకరించాలని కలెక్టర్ తెలిపారు. పశువులలో వ్యాధుల నియంత్రణ కోసం చేపట్టే వ్యాక్సినేషన్ ప్రక్రియ 100 పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. వీధి కుక్కలకు యాంటి రాబిస్ వ్యాక్సినేషన్ పూర్తి స్థాయిలో అందించాలని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, పశు వైద్యాధికారులు, సంబంధించిన తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సిఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

### - రాజన్న ఆలయంను దర్శించుకొని సిఎం పేర ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్



**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ పట్టణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయాన్ని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దర్శించుకున్నారు. స్వామివారికి 55 కోడెలు కట్టి మొక్కులు చెల్లించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ రాజన్న ఆలయం నుంచి సిఎం రేవంత్ రెడ్డికి 55వ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సిఎం రేవంత్‌రెడ్డి జన్మదినం సందర్భంగా స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడె మొక్కులు చెల్లించడం జరిగిందని, శ్రీ రాజరాజేశ్వర స్వామి వారు, రాజేశ్వరీ అమ్మవార్ల ఆశీస్సులు ఎల్లవేళలా సిఎం రేవంత్ రెడ్డిపై ఉండాలని మొక్కుకున్నట్లు తెలిపారు. ఎన్నికల ముందు పాదయాత్రలో భాగంగా ముంపు గ్రామాలైన సంకేపల్లి, రుద్రవరంలో నిద్ర చేసి, మరునాడు పిసిసి అధ్యక్షుని హోదాలో రాజన్న ఆలయానికి వచ్చి అభిషేకం నిర్వహించి, ఈనాడు స్వామివారి ఆశీస్సులతో సిఎంగా రాష్ట్రానికి, ప్రజలకు సేవలు చేస్తున్నారని అన్నారు. వేములవాడ రాజన్న క్షేత్రాన్ని, పట్టణాన్ని, అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు రూ.50కోట్ల నిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంజూరు చేశారని గుర్తు చేశారు. వేములవాడ నియోజక వర్గంతోపాటు రాజన్న ఆలయ అభివృద్ధికి సిఎం రేవంత్ రెడ్డి మరింత కృషి చేయాలని వేడుకున్నట్లు తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డి ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నట్లు చెప్పారు.

# అక్రమ వడ్డీ , ఫైనాన్స్ వ్యాపారస్తులపై పోలీసుల కొరడా

### జిల్లా వ్యాప్తంగా ఏకకాలంలో దాడులు

### సుమారు 80,00,000 లక్షల రూపాయల విలువ గల 216 డాక్యుమెంట్లు స్వాధీనం

### సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు

### ప్రభుత్వ అనుమతితో చట్టపరమైన నిబంధనలకు లోబడి ఫైనాన్స్ నిర్వహించాలి

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 08, ప్రభాతవార్త :** జిల్లాలో అనుమతులు లేకుండా అక్రమ వడ్డీ వ్యాపారం, ఫైనాన్స్ నిర్వహిస్తున్న వారిపై పోలీసులు దాడులు నిర్వహించారు. శుక్రవారం జిల్లా వ్యాప్తంగా పోలీసులు 24 టీములుగా ఏర్పడి ఆకస్మిక తనిఖీలు చేసి అరుగురుని అదుపులోకి తీసుకుని వారి వద్ద సుమారుగా 80,00,000 లక్షల రూపాయల విలువ గల 216 డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు.జిల్లాలో అనుమతులు లేకుండా ఫైనాన్స్ నిర్వహించిన, అధిక వడ్డీలతో సామాన్యులను ఇబ్బందులకు గురిచేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకొని వడ్డీలకు డబ్బులు ఇచ్చి వారి నుంచి అధిక వడ్డీ వసూలు చేసే వ్యాపారులపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు తమకున్న అత్యవసర పరిస్థితి,తాత్కాలిక అవసరాల కోసం అధిక మొతంలో అవసరంకు మించి అధిక వడ్డీలకు అప్పు చేసి ఆతరువాత అప్పులు ,అధిక వడ్డీలు చెల్లించలేక ఆత్మహత్యలకుపాల్పడి తమ కుటుంబాలను ఇబ్బందులకు గురి చేయవద్దని ఎస్పీ కోరారు. ప్రభుత్వ అనుమతితో చట్టపరమైన పద్దతులలో ఫైనాన్స్ నిర్వహించే వారిని మాత్రమే నమ్మాలని ఎలాంటి అనుమతి లేకపోయిన అక్రమ ఫైనాన్సు వ్యాపారం నడిపేవారి వివరాలు జిల్లా పోలీస్ కార్యాలయంలో తనకు సమాచారం అందించాలని ,డయల్100 కు పిర్యాదు చేయాలని ఎస్పీ కోరా రు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచడంతో పాటు సమగ్ర విచారణ చేసి బాధితులకు న్యాయం చేయడం లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని ఆయన తెలిపారు. చట్ట విరుద్ధంగా, అధిక వడ్డీ రేట్లతో సామాన్యుల పై దౌర్జన్యం చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ గారు హెచ్చరించారు.



# అల్ఫోర్స్ విద్యార్థిని జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

**కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:** కబడ్డీ క్రీడకు ప్రత్యేకత ఉన్నదని, ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన క్రీడ అని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు..శుక్రవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠాశాలలో ఏర్పాటు చేసినటువంటి విద్యార్థిని అభినందన సభకు ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో విద్యార్థులకు అన్ని రకాలుగా సహకారం అందిస్తూ క్రీడా రంగంలో నిష్ణాతులుగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. అదేవిధంగా పాఠశాలలో ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి వివిధ స్థాయిలలో నిర్వహింపబడే క్రీడా పోటీలకు ఎంపిక చేస్తూ ప్రోత్సాహం అందిస్తున్నామని తెలిపారు. ఇటీవల కాలంలో మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని ఈ నెల 3 నుంచి 5 వ తేదీ వరకు నిర్వహించినటువంటి ఎస్.జి.ఎఫ్ రాష్ట్ర స్థాయి బాల బాలికల కబడ్డీ పోటీలలో పాఠశాలకు చెందినటువంటి కె. వందన, పదవ తరగతి, అత్యుత్తమ ప్రదర్శనతో రాష్ట్రస్థాయిలో పతకం సాధించడమే కాకుండా, మధ్యప్రదేశ్ లో జరిగే ఎస్.జి.ఎఫ్ జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనడానికి అర్హత సాధించడం చాలా గొప్ప విషయమని అన్నారు..జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా విజేతకు పుష్పగుచ్ఛం అందజేసి




భవిష్యత్తులో మరిన్ని ఘనవిజయాలు నమోదు చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కాలేజీలో ఏ.ఐయాత్ర అవగాహన సదస్సు

**కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:** కరీంనగర్ అల్ఫోర్స్ మహిళా డిగ్రీ , పి.జి కళాశాలలో తెలంగాణా ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుపబడుతున్న స్వేచ్ఛా ఆర్గరైజేషన్ , టాస్క్ సంయుక్త ఆధ్వర్యంలో ఏ.ఐయాత్రపై అవగాహన శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ అవగాహన శిబిరాన్ని కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ కేవలం బి.బి.ఏ(ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్), బి.యస్సీ(డేటా సైన్స్) విద్యార్థినులు మాత్రమే కాకుండా కోర్సుకు సంబంధం లేకుండా టెక్నికల్గా ఏ.ఐ నాలెడ్జిని ప్రతి రంగం వారు ఉపయోగించుకుంటూ తమ తమ రంగాలలో ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.అనంతరం టాస్క్ రీజనల్ కోఆర్డినేటర్ గంగాప్రసాద్ మాట్లాడుతూ టాస్క్ చేపడుతున్న కార్యక్రమాలు వివరించారు. తెలుగు భాషకి సంబంధించిన సంస్కృతి సాంప్రదాయాలను టెక్నికల్ ఏ.ఐని ఉపయోగించి దైనందిన కార్యక్రమాలలో వాడుకోకన్నారు... భవిష్యత్తులో తెలుగు భాషని ఎలా పరిరక్షించుకోవాలో తెలిపారు. డిజిటల్ రూపంలో నిక్షిప్తపరచడానికి, తెలుగు భాష వారధిగా ఎలా ఉపయోగపడుతుందని అన్నారు. విద్యార్థినులకు ఈ భాషా వారసత్వాన్ని కాపాడడంతో పాటు ఈ ప్రాజెక్టుకి



సంబంధించిన ఇంటర్న్షిప్ అందించబడుతున్నాయని తెలిపారు.ఈ అవగాహన శిబిరంలో సమావేశవక్తలుగా స్వేచ్ఛా ఆర్గనైజేషన్ ప్రతినిధులు అఖిల్ వామన్, నిఖిల్ ఆనంద్, హర్షిత, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్కూల్స్ లో సురక్షిత విద్య కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్,ప్రభాత వార్త:** ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో సురక్షితమైన వాతావరణంలో విద్య నేర్పుతారని, తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శుక్రవారం గంగాధర మండలం ఆచంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ జిల్లాలో నూటికి 78 శాతం డెలివరీలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరుగుతున్నాయని, ఇది మంచి విషయమని అన్నారు. మంచి ఆహారం, శుభ్రమైన తాగునీరు, సరిపడా నిద్ర వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని మహిళలకు సూచించారు. ఆరు సంవత్సరాల లోపు చిన్నారులను అంగన్వాడీ కేంద్రాల్లో తప్పనిసరిగా చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోగులకు ఇచ్చే మందులు సమయానికి లేని పక్షంలో స్టాకు తెప్పించి రోగి ఇంటికి తీసుకువెళ్లి ఇవ్వాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఆరోగ్య మహిళా కార్యక్రమంలో భాగంగా ప్రతి మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు జరుగుతున్నాయని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ పరీక్షల ద్వారా క్యాన్సర్ వంటి వ్యాధులను ప్రాథమిక దశలో గుర్తించి ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. సుమారు 50 వేల రూపాయలు ఖర్చయ్యే ఈ పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా జరుగుతున్నాయని తెలిపారు. మహిళలు తమ ఆరోగ్యం పట్ల దృష్టి సారించి బలవర్ధకమైన




ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి మాట్లాడుతూ శుక్రవారం సభకు హాజరవడం ద్వారా ప్రభుత్వ పథకాల మీద అవగాహన వస్తుందని గ్రామస్తులకు సూచించారు. ఆ పథకాలను సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపారు. అధికారులంతా ఒకేచోట ఉండడం వల్ల ప్రజల సమస్య సమస్య సత్వరమే పరిష్కారం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో శ్రీనివాస్, జిల్లా సంక్షేమ అధికారి మార్త సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, మెడికల్ ప్రోగ్రాం ఆఫీసర్ సనా, సిడిపిఓ కస్తూరి పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా జరిగే విధంగా చూడాలి

**రైతుల సమక్షంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలుసుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:** ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఎటువంటి అవంతరాలకు, అక్రమాలకు తావు లేకుండా కొనుగోళ్లు సక్రమంగా జరిగే విధంగా చూడాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అధికారులకు సూచించారు.శుక్రవారం కరీంనగర్ రూరల్ మండలం తీగలగుట్టపల్లి నగునూర్ గ్రామాల మధ్య ఐ.కి.పి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నరేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఐకేపీ సెంటర్లలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.కొనుగోలు కేంద్రంలో సరిపడా ప్యాడి క్లీనింగ్ మెషిన్స్ అందుబాటులో ఉంచాలని,సెంటర్లలో వరి ధాన్యాన్ని క్లీనింగ్ చేసి కొనుగోలు చేయాలని తెలిపారు.రైతులకు ఇచ్చిన మాట ప్రకారం పద్దెనిమిది వేల కోట్లతో రుణమాఫీ చేశామని రైతులను అన్ని రకాలుగా ఆదుకుంటామని నరేందర్ రెడ్డి అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన అనంతరం అక్కడే రైతులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు జరిపారు.సుడా చైర్మన్ కోమటిరెడ్డి కేక్ కోసి రైతులకు నాయకులకు పంచి పెట్టారు.రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు మూల రవీందర్ రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ మెతుకు శ్యాంసుందర్ రెడ్డి, కార్పొరేటర్లు కొలగాని శ్రీనివాస్, కాషెట్టి శ్రీనివాస్, మూల ప్రభాకర్ రెడ్డి,మూల రాజిరెడ్డి, జంగపెల్లి మల్లయ్య, ఆరెల్లి చంద్రయ్య గౌడ్, మూల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థులు




**కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త** 7వ ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి నెట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలలో అలుగునూర్ పారమిత వరల్డ్ స్కూల్ లోని 8వ తరగతికి చెందిన ఎం. సాకేత్ విశ్వాఘ్న, ఎం డి అబ్దుల్ అహెద్ మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు శుక్రవారం ఒక ప్రకటనలో స్కూల్ యాజమాన్యం తెలిపింది.. నవంబర్ 9 నుంచి 10 వరకు నిర్మల్ జిల్లా ఎన్ . టీ.ఆర్ స్టేడియంలో నెట్ బాల్ అసోసియేషన్, తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించు 7వ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ నెట్ బాల్ చాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొంటారాని పాఠశాల డైరెక్టర్ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా పారమిత పాఠశాల చైర్మన్ డాక్టర్ ప్రసాదరావు రాష్ట్ర స్థాయికి ఎంపికైన ఎం. సాకేత్ విశ్వఘ్న, ఎం డి అబ్దుల్ అహెద్ ల ను అభినందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.శ్రీకర్ పి. ఈ .టీ లు జెట్టి శ్రీనివాస్,తోట శ్రీధర్, పాల్గొన్నారు.

## విలక్షణ వ్యక్తిత్వం రేవంత్ రెడ్డి సొంతం

**కేసీఆర్ మెడలు వంచిన మొనగాడు రాజకీయాల్లో ఎదిగిన తీరు యువతకు ఆదర్శం**

**అల్గునూర్ చౌరస్తాలో సీఎం జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి**

**తిమ్మాపూర్, ప్రభాత వార్త..** ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా నియంతృత్వ పోకడలతో రాష్ట్రాన్ని పాలించిన కేసీఆర్ పై పోరాటం చేసి మెడలు వంచిన మొనగాడు రేవంత్ రెడ్డి అని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం అల్గునూర్ చౌరస్తాలో మానకొండూర్ నియోజకవర్గస్థాయిలో నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశంతో కలిసి ఎమ్మెల్యే భారీ కేక్ ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కేసీఆర్ ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి నిర్బంధ పాలన కొనసాగించారని, అలాంటి దుష్ట పాలనకు చరమ గీతం పాడించిన ఘనత రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. రాజకీయాల్లో ఎదురైన ఎన్నో సవాళ్లను తనకున్న శక్తి సామర్థ్యాలతో ఎదుర్కొన్నారని, కేసుల ఏ మాత్రం బెదరకుండా ధైర్యంతో ప్రత్యర్థులను మట్టికరిపించి ఏకంగా రాష్ట్రానికే ముఖ్యమంత్రి అయ్యారని డాక్టర్ కవ్వంపల్లి కొనియాడారు. సమస్యల పట్ల పరిపూర్ణమైన అవగాహన ఉందని, తెలియని విషయాన్ని తెలుసుకోవాలన్న జిజ్ఞాస ఆయనలో మెండుగా ఉంటుందని, వివిధ శాఖలకు సంబంధించిన సమాచారాన్ని చూడకుండా, తడబాటు లేకుండా చెప్పగలగడం అబ్బురపరుస్తోందని, ఇది రేవంత్ రెడ్డికే సొంతమని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కితాబునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మీడియా సెల్ కోఆర్డినేటర్ పెట్టం నవీన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, తిమ్మాపూర్ మండల పార్టీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ జిల్లా కార్యాలయ ఇంచార్జ్ గోపు మల్లారెడ్డి, పార్టీ నాయకులు చెన్నబోయిన రవి, కె.మల్లేశం, రమేశ్, శ్రీకాంత్, బండారి రమేశ్, చింతల లక్ష్మారెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాస రావు, పోలు రాము, కొత్త తిరుపతిరెడ్డి, ఎస్.కొండల్ రావు, మాచర్ల అంజయ్య, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, మార్క నర్సయ్య, ఆశిక్ పాషా, రజాక్ అబ్దుల్, ఎండీ హసన్, టి.శ్రీనివాస్, ఎ.కుమార్. జి.తిరుపతి, రాయమల్లు పాల్గొన్నారు.



హుజూరాబాద్ వార్త

# సిఎం జన్మదిన కానుకగా

## -- హుజురాబాద్ అభివృద్ధి నా బాధ్యత

## -- టిటిడి పక్షాన సిఎం రేవంత్ ను శాలువా తో సన్మానించిన సంధానకర్త రమేష్



*జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:*

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రధాత, సబ్బండ వర్గాల ఆశాజ్యోతి, 10 మాసాల ప్రజా పాలనలో దేశాన్ని తన దిక్కు చూసేలా చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో రాష్ట్ర ఎస్సి సెల్, రాష్ట్ర మాజీ కో ఆర్డినేటర్, తిరుమల తిరుపతి (టిటిడి) దేవస్థానం, తెలంగాణ మాజీ సంధానకర్త దొంత రమేష్ ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానించి తిరుమల తిరుపతి దేవస్థానం తీర్థ ప్రసాదాలను అందజేసి టిటిడి బ్రాహ్మణులచే ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ సమస్యల పై దొంత రమేష్ ను ఆరా తీసిన సిఎం రేవంత్ రెడ్డి తన జన్మదినం కానుకగా హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తామని సిఎం హామీ ఇవ్వడంతో దొంత ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. హుజురాబాద్ నియోజకవర్గంలో జరుగుతున్న రాజకీయ పరిస్థితులను సిఎం ఆరా తీసినట్లు తెలిసింది. హుజురాబాద్ పట్టణానికి చెందిన దొంత రమేష్ నియోజకవర్గ అభివృద్ధి పై ప్రజల్లో చేరువా కావాలని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సిఎం రేవంత్ రెడ్డి సూచించారు. హుజురాబాద్ లో దళిత బంధు పథకం సంపూర్ణంగా అమలు చేస్తామని, దళితులకు అండగా నిలుస్తామని, ఎవరు ఆందోళన చెందవద్దని సిఎం ఈ సందర్భంగా రమేష్ కు హామీ ఇచ్చారు. రాష్ట్రంలో దళితుల అభివృద్ధికి బాధ్యతలు స్వీకరిస్తావా...??? తెలంగాణ రాష్ట్రం పక్షాన టిటిడి లో సంధానకర్త గా సేవలు అందిస్తావా...??? నిర్ణయం నీదే అంటూ చిరునవ్వుతో సిఎం రేవంత్ రెడ్డి దొంత రమేష్ ను తన జన్మదిన సందర్భంగా శాలువాతో సన్మానించిన సందర్భంగా రమేష్ ను అభినందించారు.

# జమ్మికుంట మార్కెట్లో పత్తి గరిష్ట ధర 6,900..

*..జమ్మికుంట నవంబర్ 8;జమ్మికుంట*



వ్యవసాయ మార్కెట్ లో పత్తి గరిష్ట ధర రూ 6900 పలికింది. శుక్రవారం రైతులు 111 వాహనాలలో 1036 క్వింటాళ్ల విడి పత్తిని తీసుకురాగా గరిష్ట ధర 6900, మోడల్ ధర 6800, కనిష్ట ధర 6300 పలికింది. ముగ్గురు రైతులు 13 క్వింటాళ్ల పత్తిని సంచుల్లో తీసుకురాగా గరిష్ట ధర రూ 6500 మోడల్ ధర, కనిష్ట ధర 6400కు వ్యాపారులు కొనుగోలు చేశారు.తేది.09.11.2024 శనివారం రోజున వారాంతపు మార్కెట్ యార్డ్ కు సెలవు.తేది. 10.11.2024 ఆది వారం రోజున మార్కెట్ కు సాధారణ సెలవు.తేది. 11.11.2024 సోమవారం రోజున మార్కెట్ పునః ప్రారంభం అవుతుందని మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఆర్ మల్లేశం తెలిపారు.

# జమ్మికుంటలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు.

*..జమ్మికుంట నవంబర్ 8;జమ్మికుంట*



పట్టణంలోని గాంధీ చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ పట్టణ,మండల శాఖ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేశిని కోటి మాట్లాడుతూ రాష్ట్ర ప్రగతి కోసం ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీ లు అమలు చేస్తూ రాష్ట్ర పురోగతికి శ్రీకారం చుట్టారని అన్నారు.వ ఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,500 రూపాయలకే సబ్సిడీ గ్యాస్ సిలిండర్, రైతులకు రెండు లక్షల రుణ మాఫీ, రెండు వందల యునిట్లు ఉచిత కరెంటు ఇస్తున్నారని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఇంకా ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని దేవుణ్ణి ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్ పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య గూడపు సారంగపాణి సదానందం మొలుగూరి సదయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జెడ్పిటిసి నుండి పీసీసీ అధ్యక్షులుగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రాజకీయంగా ఎంతో కష్టపడి ఈ స్థాయికి వచ్చారని అన్నారు.అప్పటి అధికార పార్టీ కుట్రలకు జైలు జీవితం కూడా గడిపాడని అన్నారు.అన్ని వర్గాల ప్రజానికానికి న్యాయం జరిగేలా పేదలకు సామాజిక న్యాయాన్ని అందించాలని చిత్తశుద్ధితో కుల గణన దేశానికి స్వాతంత్రం పూర్వం 1932 నా జరగగా రాహుల్ గాంధీ నాయకత్వంలో వారి ఆలోచన విధానాలను సిద్ధాంతాలను ఆచరిస్తూ నేడు దానిని నిర్వహించి అన్ని వర్గాలకు ముఖ్యంగా కుల గణన బీసీల తలరాతను మార్చే నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని ఇంకా ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కసుబోజుల వెంకన్న, యూత్ కాంగ్రెస్ నాయకులు సాయిని రవి, ఎన్ఎస్యుఐ నాయకులు ఎండి.ఇమ్రాన్, బీసీ సెల్ నాయకులు చిన్నింటి నాగేంద్ర, ఎగ్గని శ్రీనివాస్,పూరెళ్ళ రాకేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోతుల శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాస్,గొట్టే ప్రభుదాస్,చిలువేరు రాజమొళి, గుర్రపు మురళి,మొలుగూరి సమ్మయ్య,పనికెల శ్రీకాంత్, గుర్రపు ప్రవీణ్,గుల్లి సమ్మయ్య, లోనికి అంజి,యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీసీఐ నోటీపై పిల్లలను సందర్శించిన జిల్లా మార్కెటింగ్ అధికారి..

*..జమ్మికుంట నవంబర్ 8;జమ్మికుంట*



వ్యవసాయ మార్కెట్ కమిటి పరిధిలో గల సీసీఐ కొనుగోలు కేంద్రాలను నోటిపై చేసిన జిన్నింగ్ మిల్లులుగా ఉన్న వైభవ్ కాటన్ కార్పొరేషన్(ఆదిత్య కాటన్ ఆయిల్ ఆగ్రో ఇండస్ట్రీస్) వజ్రకల్ప కాటన్ (మురుగన్ ఇండస్ట్రీస్ లను) మిల్లులను శుక్రవారం కరీంనగర్ జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రకాష్ సందర్శించారు. సీసీఐ కొనుగోళ్లను ప్రైవేట్ కొనుగోళ్లను పరిశీలించారు. ఆయన వెంట సీసీఐ సెంటర్ ఇంచార్జి చంద్రశేఖర్ , మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఆర్ మల్లేశం, గ్రేడ్ 2 కార్యదర్శి , మిల్లుల యజమానులు తదితరులు పాల్గొన్నారు

# అక్రమ నిర్మాణాలను తొందర్లోనే తొలగిస్తాం..

## ..మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్...

*జమ్మికుంట నవంబర్ 8;జమ్మికుంట*



మున్సిపాలిటీ పరిధిలో ఏక్కడ ఎటువంటి అక్రమ నిర్మాణాలు చేపట్టిన ఉపేక్షించేది లేదని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డులో అక్రమంగా తాత్కాలిక షెడ్ నిర్మించి రోడ్డు స్థలాన్ని ఆక్రమించుకున్నారని, దానిపై మున్సిపల్ అధికారులు పలుమార్లు చెప్పిన స్థానిక ప్రజా ప్రతినిధి మున్సిపల్ ఉద్యోగులపై దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఆయన అన్నారు. వినాయక నిమజ్జనానికి, దుర్గ దేవి నవరాత్రి ఉత్సవాలకు షెడ్ లను ఏర్పాటు చేసుకున్నారని, నవరాత్రి ఉత్సవాలకు తాత్కాలిక షెడ్ వేసుకోవడం సబబే, కానీ రోడ్డును ఆక్రమించి షెడ్ కట్టుకోవడం సరైనది కాదని కమిషనర్ అయాజ్ అన్నారు. ఫిర్యాదులు వచ్చినాయని, షెడ్ లు పాడవుకుండ పలుమార్లు అవకాశం ఇచ్చామని, తొందర్లోనే షెడ్ ను తొలగిస్తామని ఆయన అన్నారు. నిరాధారణ ఆరోపణలు చేయకుండా ఆధారాలతో యుక్తంగా అవినీతి నిరోధక శాఖకు సమాచారం ఇవ్వవచ్చునని, లేదా తన దృష్టికి తీసుకోవచ్చిన చర్య తీసుకుంటానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టీ.పీ.ఓ శ్రీధర్, టీ పీ ఎస్ ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# తనుగులలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

*...జమ్మికుంట రూరల్ నవంబర్ 8;*



కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం తనుగుల గ్రామంలో బస్టాండ్ కూడలిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు వాసాల సుధీర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి స్కూల్ పిల్లలకు స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. వర్మ సీఎం రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పైడిపల్లి వెంకటేష్ పైడిపల్లి రాకేష్ జక్కి రవి కాసర్ల సునీల్ జక్కే రాజేష్ వాసాల రమేష్ వాసాల స్వామి కిరణ్ అనిల్ ఆకాష్ అక్బర్ సమ్మయ్య సది రాకేష్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలుపాల్గొన్నారు.

# ట్రాలి, బైక్ ఢీకొని ఒకరు మృతి

## మరొకరికి తీవ్ర గాయాలు.

*..జమ్మికుంట రూరల్ నవంబర్ 8;*

జమ్మికుంట మండలంలోని నాగంపేట గ్రామంలోని చౌరస్తా వద్ద ట్రాలీ,బైక్ ఢీకొన్న సంఘటనలో బైక్ పై వెళుతున్న ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా మరొక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల ఇలా ఉన్నాయి. మంథని ముత్తారం మండలంలోని వెంకటేశ్వరపల్లి (ఒడేడు) గ్రామానికి చెందిన చెంచు రమేష్ (30) చంద్రమోళి అనే ఇద్దరు వ్యక్తులు జమ్మికుంట నుండి వారి స్వగ్రామానికి వెళుతుండగా నాగంపేట గ్రామం వద్ద పల్సర్ బైక్ టి ఎస్ 22 0074 నెంబర్ గల పల్సర్ బైక్ పై వెళుతుండగా జమ్మికుంట మండలంలోని నాగంపేట గ్రామం వద్ద కాల్వ శ్రీరాంపూర్ మండలం మీర్జంపేట గ్రామానికి చెందిన ట్రాలి డ్రైవర్ కొప్పుల శంకర్ పత్తి లోడ్ వేసుకుని ఎదురుగా వస్తున్న టాటా ఏస్ ఏపీ 01వ1186 నంబర్ గల ట్రాలీ ఢీకొనడంతో చెంచు రమేష్ (30) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు. చంద్రమోళి అనే వ్యక్తి తీవ్ర గాయాలు కావడంతో జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించడంతో జమ్మికుంట ఎస్సై ఆరోగ్యం పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు

# రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి బాటలో

### మక్కాన్సింగ్ సేవ సమితి అధ్యక్షురాలు మనాలి ఠాగూర్

పాలకుర్తి ప్రభాతవార్త




పోరాటయోధుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తుందని మక్కాన్సింగ్ సేవా సమితి అధ్యక్షురాలు మనాలి ఠాకూర్ అన్నారు. శుక్రవారంబసంత నగర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సతీమణి మఖాన్ సింగ్ సేవాసమితి అధ్యక్షురాలు మనాలి ఠాకూర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా కేక్ కట్ చేసి రేవంత్ రెడ్డి మరిన్ని జన్మదిన వేడుకలను జరుపుకోవాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం మండలంలోని పలు గ్రామాలకు చెందిన యువకులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మది సందర్భంగా టీ షర్టుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్కెర శ్రీనివాస్, కేశోరాం సిమెంట్ గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డి నేతృత్వంలో స్థానిక రామ్ మందిర్ లో ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ మాట్లాడుతూ టిఆర్ఎస్ హయాంలో ఆర్భాటం తప్ప ఆచరణలో ఏది సాధ్యం కాలేదని ఆరోపించారు రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఆమె అభిప్రాయపడ్డారు. ఇదే సమావేశంలో ప్రసంగించిన బయ్యపు మనోహర్ రెడ్డి 9 నెలల కాలంలో మక్కాన్సింగ్ రామగుండం నియోజకవర్గం అభివృద్ధి కొరకు కోట్ల రూపాయలను మంజూరు చేయించడం సంతోషం అన్నారు. ఈ ప్రాంతం సమస్యల పట్ల క్షుణ్ణంగా అవగాహన ఉన్న మఖాన్ సింగ్ మనాలి ఠాకూర్ ఆధ్వర్యంలో నియోజకవర్గం అన్ని విధాలుగా ముందుకు సాగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాత రవీందర్, పరిష వేణి శ్రీనివాస్, బోదాసు శంకర్, పాలకుర్తి మీడియా ఇంచార్జ్ నెల కంటి రాము, పొన్నం సత్తయ్య, మెరుగుఅశోక్, గద్దల మహేందర్ తుంగ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని పరిరక్షించండి

### -కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి
### -రామగుండం ఎమ్మార్వో కి ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య విజ్ఞప్తి ......

గోదావరిఖని ,ప్రభాతవార్త: .....



రామగుండం మండలం మల్కాపూర్ శివారు సర్వేనెంబర్ 98 లో గల ప్రభుత్వ భూమికి ఎలాంటి హద్దులు లేకపోవడం వల్ల భూమి అన్యాక్రాంతమవుతుందని వెంటనే సర్వే నెంబర్ 98 లో గల 17 ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించి హద్దులు ఏర్పాటు చేసి ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం నాడు రామగుండం మండల రెవెన్యూ అధికారి కుమారస్వామి కి అ ఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) పక్షాన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య మాట్లాడుతూ "రామగుండం మండలం మల్కాపూర్ శివారు సర్వే నెంబర్ 98లో ధరణి రికార్డుల ప్రకారం 17 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని అందులోనే ప్రభుత్వ ఆసుపత్రి మరియు అగ్నిమాపక కార్యాలయం తో పాటు కొంత ఖాళీ స్థలం ఉందని దానికి ఎలాంటి కాంపౌండ్ వాల్ హద్దులు లేకపోవడం మూలంగా కొంత భూమి అన్యాక్రాంతమవుతుందని భూకబ్జాదారులు అత్యంత విలువైన ఆ భూమిపై కన్నేసి స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. రామగుండం మెడికల్ కళాశాలకు అనుబంధంగా ఆ ఖాళీ స్థలంలో పారామెడికల్ కళాశాల కానీ నర్సింగ్ కళాశాల కానీ ఏర్పాటు చేయడం ద్వారా ఆ ప్రభుత్వ భూమి సద్వినియోగం చేసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. కోట్ల రూపాయలు విలువ చేసే ఆ భూమి అన్యాక్రాంతం కాకముందే రెవెన్యూ అధికారులు అప్రమత్తమై వెంటనే ఆ భూమిని కొలిచి ఇప్పటికే జరిగిన నిర్మాణాలను తొలగించి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. సర్వే నెంబర్ 98 లో గల ప్రభుత్వ భూమి కబ్జా చేసిన కబ్జాదారులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ భూమి పరిరక్షణ కోసం ప్రత్యక్ష పోరాటం చేయవలసి వస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు రానవేణి సుధీర్ కుమార్, సాదుల శివకుమార్ లు ఉన్నారు

పెద్దపల్లి వార్త
పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

## ..అయ్యప్ప స్వామీ దేవాలయ నిర్మాణానికి భూమి పూజ

కాల్వ శ్రీరాంపూర్, ప్రభాతవార్త:



శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని పాండవుల గుట్టపై శుక్రవారం పెద్దపల్లి ఎమ్మెల్యేవిజయ రమణారావు అయ్యప్ప స్వామి నూతన ఆలయ నిర్మాణ భూమి పూజ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ తన పుట్టినరోజునే అయ్యప్ప స్వామి గుడి నిర్మాణ పనులు చేపట్టినందుకు సంతోషంగా ఉందన్నారు అయ్యప్ప స్వామి కృప వల్ల మండల ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్, రాముడి తిరుపతిరెడ్డి సింగిల్ గా ఉండవచ్చారణ చదువు రామచంద్రారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజాన వేణ సదయ్య వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు మరియు అయ్యప్ప స్వామి భక్తులు, గ్రామస్తులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎలిగేడులో విజ్జన్న జన్మదిన వేడుకలు.

ప్రభాత వార్త ఎలిగేడు



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా నాయకుడు పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పుట్టినరోజు వేడుకల్ని శుక్రవారం ఎలిగేడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేకులు కట్ చేసి టపాకులు డీజే పాటలతో డ్యాన్సులు చేస్తూ సీట్లను పంచి సంబరాలు చేశారు విజ్జన్న మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకొని ప్రజాసేవ కోసం ఎన్నో అత్యున్నత పదవులు పొందాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దుగ్యాల సంతోష్ రావు మాజీ సర్పంచులు వెంకటేశ్వరరావు సింగిరెడ్డి ఎల్లవ్వ రాజేశ్వర్ రెడ్డి పరుశరాములు గౌడ్ సింధుజ మండిగ రేణుక రాజనర్సయ్య మాజీ ఉపసర్పంచ్ కె వెంకటేశ్వరరావు నాయకులు పెద్ది కుమార్ పుల్లారావు కొత్తిరెడ్డి అశోక్ రెడ్డి అమ్ముల రమేష్ అమ్ముల రాజు దేవరాజు ముత్యాలు సంపత్ సతీష్ బూర్ల వెంకట సత్యం విక్రమ్ స్వామి రాయమల్లు సత్యనారాయణలతో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## సర్వసభ్య సమావేశం

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండల కేంద్రంలో శుక్రవారం రోజున గ్రామ ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సహకార సంఘం లిమిటెడ్ రిజిస్ట్రేషన్ నెంబర్ 243/ ఎహెచ్ /పి/ షిప్, 1997 జూలపల్లి కార్యవర్గము, ఆఫీస్ బేరర్ల ఎన్నిక నిర్వహణ గురించి సమన్వయ కమిటీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సహకార సంఘం ఎన్నికలు నిర్వహించుటకు ఏకగ్రీవ తీర్మానం చేసి ఓటర్ లిస్టును గ్రామపంచాయతీ కార్యాలయం నందు అతికించి, ఈ నెల 15 తారీకు లోపల ఓటర్ లిస్ట్ పై అభ్యంతరాలను స్థానిక పశువైద్యాధికారి కి తెలియజేయవలసిందిగా తెలియపరుస్తూ సమన్వయ కమిటీ తీర్మానించడమైనదని సమన్వయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పొట్టాల మల్లేశం, మారం తిరుపతి యాదవ్, కొమ్మ ఐలయ్య, మెండ రాజయ్య, మల్లెత్తుల కనకయ్య, మల్లెత్తుల నరసయ్య, కత్తెర్ల రాయమల్లు, ఆవుల రాయమల్లు, పరుశరాములు, బానాల కొమురయ్య, దారవేని పోచాలు, మారం వెంకటరమణ, పాశం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## వాకర్స్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు

పెద్దపల్లి ప్రభాతవార్త...



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దపెల్లి కాలేజ్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన శుభకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు సయ్యద్ మస్రత్, హైటెక్ శ్రీనివాస్, కొలిపాక సంపత్ , బొడ్డుపల్లి జగదీష్ , రాచకట్ల నరసింహస్వామి , గంగుల రాజేశం ,సయ్యద్ అతిక్ ,తూముల శ్రీనివాస్, గంగుల సంతోష్ ,తాళ్ల కళ్యాణ్ ,చక్రవర్తి ,విజయ్, రమణమూర్తి ,సలీం , రౌఫ్, పూర్ణచందర్ అధిక సంఖ్యలో వాకర్ సభ్యులు పాల్గొన్నారు

## యాదాద్రిలో ఎమ్మెల్యే పూజలు

పెద్దపల్లి ప్రభాతవార్త....

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తన జన్మదినాన్ని పురస్కరించుకొని యాదాద్రి లక్ష్మి నరింహస్వామిని రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రెడ్డి , తుమ్మల నాగేశ్వర్ రావు, విప్ బిర్లా ఐలయ్య లతో కలిసి శుక్రవారం ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ , అర్చకులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అర్చకులు వేద మంత్రాల సాక్షిగా ఆశీర్వ దించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



చొప్పదండి వార్త



# సిఎం జన్మదినం సందర్బంగా రక్తదాన శిభిరం

– 45 యూనిట్ల రక్తం సేకరణ

– పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిభిరాన్ని ముఖ్య అతిథిగా శాసనసభ్యులు మేడిపల్లి సత్యం హజరై ప్రారంభించారు. నియోజకవర్గ ప్రజల తరుపున ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతుందని, పదేళ్లుగా ధ్వంసమైన వ్యవస్థలను ఒక్కొక్కటిగా గాడిలో పెడుతున్నారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నారని అన్నారు. రాబోవు రోజుల్లో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రబాగాన నిలబెట్టగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. వారి ఆశీర్వదంతో చొప్పదండి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుంటామన్నారు. రక్తదాన శిభిరంలో 45 యూనిట్ల రక్తం సేకరించగా దాతలకు అభినందనలు తెలిపి కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ భూంరెడ్డి, మార్కెట్ కమిటి చైర్మెన్ కొత్తూరి మహేష్, డిసిసి వర్కింగ్‌ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణశాఖ అధ్యక్షులు నిజానపురం చందు, జిల్లా అధికార ప్రతినిది పెరుమాండ్ల గంగయ్య గౌడ్, కిసాన్ సెల్ అధ్యక్షులు పురం రాజేశం, నాయకులు ముద్దం రంగన్న, రాపెల్లి ఐలయ్య, నెరుమట్ల మల్లేశం, కదారి శంకర్, కునమల్ల రాజశేఖర్, ఆకుల సతీష్, మునిగాల సుధాకర్ గౌడ్, కొట్టె చంద్రయ్య, పత్తిపాక నరేష్, గుర్రం రమేష్ గౌడ్, ముద్దం తిరుపతి గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మచ్చ రమేష్, నల్లాల అఖిల్, గ్యాజంగి రాములు, మావురం రాములు, వల్లాల క్రిష్ణహరి, గుర్రం రాజేందర్ రెడ్డి, చొప్పరి శ్రీనివాస్, పలువురు కాంగ్రెస్ నేతలు పలువురు ప్రజాప్రతినిధులు, రక్తదాతలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక



**చొప్పదండి ప్రభాతవార్త:** ఈనెల 9న రాష్ట్రస్థాయి నెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహించే సబ్ జూనియర్స్ 15 సంవత్సర విభాగంలో రాష్ట్ర నెట్‌బాల్ టోర్నమెంట్‌లో పాల్గొనే కరీంనగర్ జిల్లా జట్టుకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర) చొప్పదండి విద్యార్థులు ఎం. కృష్ణ 8వ తరగతి డి. బీమేష్ 7వ తరగతి ఎంపికైనారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కోమురోజు కృష్ణ తెలిపారు. ఈనెల 7న జరిగిన కరీంనగర్ జిల్లాస్థాయి ఎంపిక పోటీలలో పాల్గొని చక్కటిప్రతిభ కనబర్చి జిల్లా జట్టుకు ఎంపిక కావడం జరిగిందని అన్నారు. రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలో పాల్గొనే విద్యార్థులను వీరికి శిక్షణ ఇచ్చిన పాఠశాల వ్యాయామ విద్య ఉపాధ్యాయుడు కె. కృష్ణను పాఠశాల ప్రధానో పాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి అభినందిస్తూ రాష్ట్రస్థాయి పోటీలో రాణించాలని ఆ కాంక్షించారు. అదే విధంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ఈ విద్యార్థిని అభినందించారు.

## మల్యాలలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మ దిన వేడుకలు

మల్యాల ప్రభాతవార్త..



మల్యాలమండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బ్లాక్ చౌరస్తాలోని సోనియా గాంధీ విగ్రహం వద్ద సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని కాంగ్రెస్ నాయకులు కేకు కత్తిరించి సంబరాలు నిర్వహించారు, కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఆదిరెడ్డి ఆనంద్ రెడ్డి సతీష్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు

**పోతారంలో,.....**ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు మండలంలోని పోతారం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కంటె అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ వద్ద కేక్ కత్తిరించి అనంతరం జడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు మిఠాయిలను పంచిపెట్టారు, కార్యక్రమంలో కోరే రెడ్డి తిరుపతి ఆరే రాజం తదితరులు పాల్గొన్నారు

## పేద ప్రజల కు అండగా గామా ఫౌండేషన్

గంగాధర ప్రభాతవార్త..



గంగాధర మండల కేంద్రములో శుక్రవారం గామా ఫౌండేషన్ ప్రాజెక్టు డైరెక్టర్ జోగు నర్సయ్య. నియోజక వర్గ సెక్రటరీ పోతూరి సురేష్ ఆధ్వర్యంలో తెల్ల రేషన్ కార్డు ఉన్న కుటుంబలకు నిత్య అవసరసరుకులు పంపిణీ చేశారు గంగాధర ఐకేపీ సొసైటీ ఏపీఎం పవన్ కుమారు హాజరై తెల్ల రేషన్ కార్డుఉన్న ప్రతి కుటుంబం ఫౌండేషన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండలం కేంద్రంలో శుక్రవారం ఎన్ఎస్ఆర్ అపోలో రీచ్ వరంగల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరంలో వైద్యులు 200 మంది రోగులకు ఉచిత బిపి, షుగర్, ఈసిజి పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ సుమన్ రావు, వైద్యులు జావిద్, శ్రావణి, పిఆర్ఓ కళకోటి శ్యామ్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం - పచ్చదనం పై సాంస్కృతిక సారధుల కళా ప్రదర్శన

**బోయినిపల్లి, ప్రభాత వార్త:** బోయినిపల్లి మండలం నీలోజిపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో బోయినిపల్లి మండలం నీలోజిపల్లి గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి పొత్తూరి రాజు కళాబృందం కళ ప్రదర్శన ఇచ్చారు. చెట్లు మానవజాతి మనుగడకు మూలం కావున ప్రాణవాయువును అందించే చెట్లని పెంచాలని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, బట్ట సంచులను వాడాలని, చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పాట, మాట ద్వారా చక్కని కళ ప్రదర్శన ఇచ్చారు. అదే విధంగా గ్రామంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరు కూడా గ్రామపంచాయతీ సిబ్బంది తడి, పొడి చెత్తను వేరు చేసి గ్రామపంచాయతీ సిబ్బందికి అందించాలని, సీజనల్ వ్యాధులు పై ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి వేములవాడ టీం లీడర్ పొత్తూరి రాజు, కళాకారులు గడ్డం దేవయ్య, పూడూరు సంజీవ్, అంతర్పుల యూన్స్, లావణ్య, కిన్నెర, శ్రీలత, అనుముల శిరీష, గ్రామ కార్యదర్శి స్వప్న, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## అంగన్‌వాడి సెంటర్‌లో శుక్రవారం సభ

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి మున్సిపల్ పరిదిలోని తొగరుమామిడికుంట అంగన్ వాడి సెంటర్‌లో శుక్రవారం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రమాదేవి జెండర్ స్పెషలిస్టు శైలజ డాక్టర్ సమత సిహెచ్ఓ వెంకటస్వామి, ఎఎన్ఎం సునిత విజయలక్ష్మి అంగన్‌వాడి టీచర్ భాగ్యలక్ష్మి ఆశా కార్యకర్త లావణ్య అంగన్ వాడి హెల్పర్ తల్లులు, పిల్లల ఆరోగ్యం గురించి పిల్లల్లో ఉన్న లోప పోషణ, అనీమియా గురించి తీసుకోవల్సిన పోషకాహారం, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ మొబైల్ వాడకం ఆరోగ్య మహిళా ప్రోగ్రాంపై అవగాహన కల్పించారు.

## వెదురుగట్టలో విస్తరిస్తున్న డెంగ్యూ

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని వెదురుగట్ట గ్రామంలో డెంగ్యూ విస్తరిస్తుందని గ్రామ ప్రజలు భయాందోళనలకు గురి అవుతున్నారు. ఇప్పటికే పలువురికి డెంగ్యూ సోకి ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స పొందు తున్నారని పలువురు గ్రామస్తులు సమాచారం అందించారు. ఈ మేరకు వెదురుగట్ట గ్రామానికి చెందిన పంతంగి శైలజ పర్శయ్య దంపతుల కుమారుడు పంతంగి చరణ్ తేజకు డెంగ్యూ సోకగా కరీంనగర్ నుండి ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గ్రామంలో శానిటేషన్ లోపించిందని ప్రభుత్వ వైద్యఅధికారులు పట్టించుకోవడం లేదని పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. తక్షణమే గ్రామంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## సర్వే పేరుతో అపరిచిత వ్యక్తులు పట్లజాగ్రత్తగా ఉండాలి

**మల్యాల ప్రభాతవార్త..:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన సమగ్ర ఇంటింటా కుటుంబ సర్వే కార్యక్రమం పై సైబర్ నేరగాళ్ల దృష్టి ఉందన్న సమాచారం మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మల్యాల మండలం ఎస్సై నరేష్ కుమార్ కోరారు,, తెలంగాణ లో ప్రతి ఇంటింటా కుల కుటుంబ సర్వే జరుగుతున్న నేపథ్యంలో కుటుంబ సర్వేకు వచ్చిన అధికారులు ఎటువంటి జిరాక్స్ పత్రాలు అడగరని, ఈ విషయాన్ని గమనించాలని సైబర్ నేరగాళ్లు లింకులు పంపి ప్రజలను మోసపూరిత మాటలతో సర్వే పేరుతో మోసం చేసే ఉద్దేశం ఉన్నట్లు అందిన సమాచారం మేరకు ప్రజలు జాగ్రత్త పడాలని, ఇండ్లలకు సర్వేకు వచ్చిన వారికి ఆధార్ కార్డులు గాని బ్యాంక్ పాసుబుక్కులు గాని అడుగుతే ఇవ్వవద్దని ఫోన్ నెంబర్ లేదా ఓటీపీ అడుగుతే చెప్పొద్దని ఈ విషయాలను గమనించాలని ఎస్సై సూచించారు, కొంతమంది సైబర్ నేరగాళ్లు సర్వే పేరుతో అమాయక ప్రజలను మోసగించే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు,

## విద్యుత్‌కు అంతరాయం

**పెగడపల్లి- ప్రభాతవార్త :** పెగడపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని పెగడపల్లి, నామాపూర్, మ్యాకవెంకయ్యపల్లి, నర్సింహునిపేట, వెంగళాయిపేట గ్రామాలలో మర్మత్తుల దృశ్య నేడు విద్యుతుకు అంతరాయం కలుగునని ఎఈ వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని వినియోగదారులు, రైతులు సహకరించాలని కోరారు.

# గంజాయి సరఫరా చేసి, సేవించిన కఠిన చర్యలు

**- వేములవాడ పట్టణ సిఐ వీర ప్రసాద్**
**- గంజాయి కేసులో నిందితునికి 8 నెలల కారాగార శిక్ష**

వేములవాడ, ప్రభాతవార్త.

గంజాయి సరఫరా చేసిన, విక్రయించిన, సేవించిన కఠిన చర్యలు తప్పవని, మత్తు పదార్థాలకు ప్రతీ ఒక్కరూ దూరంగా ఉండాలని వేములవాడ పట్టణ సిఐ వీర ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గంజాయి కేసులో నిందితునికి 8 నెలల కారాగార శిక్ష విధిస్తూ వేములవాడ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి జ్యోతిర్మయి శుక్రవారం తీర్పును వెల్లడించారు. ఈ మేరకు వేములవాడ పట్టణ సిఐ వీర ప్రసాద్ ఒక ప్రకటనలో వివరాలను వెల్లడించారు. గంజాయి సరఫరా, సేవించిన కేసులో నిందితునిపై 23.12.2020న వేములవాడ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి, నిందితున్ని రిమాండ్ తరలించారని, విచారణ అనంతరం విచారణ అధికారి ఇన్‌స్పెక్టర్ వెంకటేష్ కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేయగా, సిఎంఎస్ ఎస్ఐ రవీందర్ నాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ సురేష్ కోర్టులో సాక్షులను ప్రవేశ పెట్టారని, ప్రాసిక్యూషన్ తరుపున విక్రాంత్ కేసు వాధనలు వినిపించగా, పూర్వ పరాలు పరిశీలించిన న్యాయమూర్తి జ్యోతిర్మయి నిందితునికి 8 నెలల కారాగార జైలు శిక్ష విధిస్తూ తీర్పును ఇచ్చినట్లు వివరించారు. గంజాయికి సంబంధించి ఎలాంటి సమాచారం ఉన్న డయల్ 100కు లేదా 8712656392కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

# జీవో 317 ద్వారా ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

**- తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు కృష్ణ ప్రసాద్ గౌడ్**

చందుర్తి, ప్రభాతవార్త.



జీవో నెంబర్ 317 బాధిత ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ అన్నారు. శుక్రవారం చందుర్తి మండలంలో టిఆర్‌టిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎస్‌ను రద్దు పరిచి ఓపిఎస్ పునరుద్ధరించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న నాలుగు డిఎలనుమంజూరు చేయాలని, పెండింగ్ బిల్లులను వెంటనే ఉపాధ్యాయుల ఖాతాలో జమా చేయాలని కోరారు. జీవో 317 లోపాలతో అనేక మంది ఉపాధ్యాయులకు నష్టం జరిగిందని అన్నారు. స్కూల్ అసిస్టెంట్ల వర్క్ అడ్జస్ట్మెంట్‌లో సీనియారిటీ పాటిస్తూ ఉపాధ్యాయుల ఇష్టతను పరిగణలోకి తీసుకొని డిప్యూటేషన్ ఇవ్వాలని అన్నారు. ఉన్నత పాఠశాలలో సబ్జెక్ట్ టీచర్ల కొరత ఉన్న చోట అదనంగా ఉన్న స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులచే భర్తీ చేయాలని అన్నారు. ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయున్ని నియమిస్తూ ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక ప్రధానోపాధ్యాయున్ని నియమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్న గారి నారాయణ, తంగళ్ళపల్లి మండల అధ్యక్షుడు బూట్ల శ్రీనివాస్, వేములవాడ మండల అధ్యక్షులు ప్రేమ్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి మనోహర్ రెడ్డి పరామర్శ

వేములవాడ, ప్రభాతవార్త.

చందుర్తి మండలం ఎన్గల్ గ్రామానికి చెందిన మాదాసు దేవవ్వ ఇటీవల అనారోగ్యంతో మరణించగా, బాధిత కుటుంబాన్ని వేములవాడ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఓదార్చారు. మనోహర్ రెడ్డి వెంట బిఆర్ఎస్ నాయకులు బైరగోని రమేష్, మెరుపుల గంగాధర్, కుసుంబ జనార్ధన్, గసికంటి ప్రవీణ్, లింగంపల్లి తిరుపతి, పకిడే శ్రీను, మాదాసు స్వామి, ముద్రకోల వెంకన్న, కుసుంబ ప్రసాద్, మాదాసు స్వామి, పసుల దావీదు, మాదాసు శేఖర్, మాదాసు దేవయ్య, ఆసినిపర్తి విజయ్, మల్లారం తిరుపతి తదితరులున్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

కొనరావుపేట, ప్రభాతవార్త.



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కొనరావుపేట మండలంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ ఫాషా ఆధ్వర్యంలో వేడుకలను చేపట్టారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని, ఆయన నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసే శక్తిని సిఎం రేవంత్ రెడ్డికి ప్రసాదించాలని దేవున్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు చేపూరి గంగాధర్, జిల్లా కార్యదర్శులు తాళ్ళపల్లి ప్రభాకర్, గొట్టే రుక్మిణి, ఫ్యాక్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి, రాస రవీందర్ రెడ్డి, లింబయ్య, రవీందర్, పొలు రవీందర్ రెడ్డి తదితరులున్నారు.

## ఘనంగా సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

పెగడపల్లి- ప్రభాతవార్త :



మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, నాయకులు ఓరుగల శ్రీనివాస్, సంది మల్లారెడ్డి, గోలి మహేంధర్ రెడ్డి, కడారి తిరుపతి, సింగసాని స్వామి, పూసాల తిరుపతి, గోగూరి సతీష్ రెడ్డి, చాట్ల విజయ భాస్కర్, ఆమిరిశెట్టి లక్ష్మీనారయణ, ఇస్లావత్ రవినాయక్, తోట మల్లేశం, చెట్ల కిషన్, కట్ల శ్రీనివాస్, కొమురయ్య, చాట్ల ప్రశాంత్, ఎల్లయ్య, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్ హమీద్ ఆధ్వర్యంలో స్థానిక అమరవీరుల స్థూపం ఎదుట వేడుకలను నిర్వహించారు. సీఎం జన్మదినం పురస్కరించుకుని కేక్ కట్‌చేసి, బాణసంచాలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మూల రాంచంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ పర్శరాములు, మాజీ సర్పంచ్ అక్కపల్లి బాలయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగి స్వామి, సీని యర్ కాంగ్రెస్ నాయకులు లచ్చయ్య, లక్ష్మినారాయణ, యేల్లె బాల కృష్ణ, బాలయ్య, అజం, వెంకటి, కోట లింగం, రాజుగౌడ్, అజ్మీరా భాస్కర్, గౌరి శంకర్, రాజు, భాస్కర్, శంకర్, రాజ్‌కుమార్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



# వేములవాడ వార్త

## పోలీస్ కానిస్టేబుల్‌పై దాడి చేసిన వ్యక్తికి జైలు శిక్ష

రుద్రంగి, ప్రభాతవార్త.

విధి నిర్వహణలో ఉన్న పోలీస్ కానిస్టేబుల్‌పై దాడి చేసిన వ్యక్తికి ఆరు నెలల జైలు శిక్ష, వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ వేములవాడ జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జ్యోతిర్మయి తీర్పు ఇచ్చారని చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2017 దసరా పండుగ రోజున విధి నిర్వహణలో ఉన్న రుద్రంగి పోలీస్ కానిస్టేబుల్ ఎండి. ఇంతియాజ్‌పై రుద్రంగి గ్రామానికి చెందిన పెద్ది శ్రవణ్ అనే వ్యక్తి విధులకు ఆటంక పరుస్తూ పోలీస్ కానిస్టేబుల్‌పై దాడికి పాల్పడ్డాడని, కానిస్టేబుల్ ఫిర్యాదుతో అప్పటి ఎస్ఐ రమేష్ కేసు నమోదు చేసుకొని విచారణ చేసి ఛార్జ్ షీట్ దాఖలు చేయడం జరిగిందని తెలిపారు. ఎపిపి విక్రాంత్ ప్రాసిక్యూషన్ తరుపున వాధనలు వినిపించగా, వేములవాడ జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జ్యోతిర్మయి నిందితునికి ఆరు నెలల జైలు శిక్ష, వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ తీర్పును వెల్లడించారని తెలిపారు. సాక్షులను సకాలంలో కోర్టులో ప్రవేశ పెట్టి నిందితునికి శిక్ష పడేలా కృషి చేసిన కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాస్, రుద్రంగి ఎస్ఐ అశోక్, కోర్టు మానిటరింగ్ ఎస్ఐ రవీందర్, కానిస్టేబుల్ మధుసూదన్‌లను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రత్యేకంగా అభినందించారు.

## బాధిత కుటుంబాలకు బిఆర్ఎస్ నేత ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శ

రుద్రంగి, ప్రభాతవార్త.



రుద్రంగి మండల కేంద్రంలో బాధిత కుటుంబాలను వేములవాడ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్, బిఆర్ఎస్ నేత ఏనుగు మనోహర్ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి శుక్రవారం పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన సనుగుల గోవర్ధన్, సుద్దాల భూమయ్య, యెల్ల దేవయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా, వారి కుటుంబాలను నాయకులతో కలిసి వేములవాడ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్, బిఆర్ఎస్ నేత ఏనుగు మనోహర్ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి పరామర్శించారు. ముందుగా మృతుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు దయ్యాల కమలాకర్, నాయకులు మాడిశెట్టి ఆనందం, చెప్యాల గణేష్, కోడిగంటి శ్యాం, కాదాసు లక్ష్మణ్, గెంటే ప్రశాంత్, మరిగడ్డ సతీష్, గొల్లెం నర్సింగ్, బొడిగె అనిల్, ఆకుల గంగారాం, మర్రిపల్లి విశాల్‌తోపాటు తదితరులున్నారు.

## రాజన్న ఆలయంలో వైభవోపేతంగా సాంస్కృతిక కార్యక్రమాలు

**- జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన ఆలయ ఎఈఓ**

వేములవాడ, ప్రభాతవార్త.

కార్తీక మాసంను పురస్కరించుకొని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న సామూహిక కార్తీక దినోత్సవంలో భాగంగా శుక్రవారం సాంస్కృతిక కార్యక్రమాలను వైభవోపేతంగా నిర్వహించారు. రాజన్న ఆలయ కళావేదిక ప్రాంగణంలో ఈ సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టగా, ఆలయ ఏఈఓ గజ్వెల్లి రమేష్ బాబు, పర్యవేక్షకులు వరి నర్సయ్య, సంజీవ్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నుగూరి నరేందర్‌లు హాజరై జ్యోతి ప్రజల్వన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ నేపథ్యంలో ఆలయ భక్తబృందంచే భజన, సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టారు. సాయంత్రం రాజన్న ఆలయంలో సామూహిక కార్తీక దీపోత్సవాన్ని సుహాసినీలచే వైభవంగా చేపట్టారు. దీపాల కాంతుల మధ్య రాజన్న ఆలయం వెలుగులతో విరజిమ్మింది. ఈ కార్యక్రమంలో ఆలయ స్థానాచారి అప్పాల భీమాశంకర్, దుమాల నాగరాజు, ఘనపాటి జి. శ్రీధర్ శర్మ పాల్గొన్నారు.

# అంచలంచలుగా ఎదిగిన సిఎం రేవంత్‌రెడ్డి

**-కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడానికి కీలకపాత్ర**
**- ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**
**- ఘనంగా సిఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు**
**-ఇందిరాభవన్‌లో కేక్‌కట్ చేసిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

అంచలంచలుగా ఎదిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడానికి ముఖ్యపాత్ర పోషించారని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్‌కట్ చేసి, ఘనంగా రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి, జీవన్‌రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి, కాంగ్రెస్‌పార్టీ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ అంచెలంచలుగా ఎదిగిని రేవంత్‌రెడ్డి ప్రజాజీవితం యువకులకు ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడానికి కీలకపాత్ర పోషించి నారన్నారు. రైతులను ఆదుకోవాలని రుణమాఫీ రెండు లక్షలు మాఫీ చేశారని, సన్నరక వడ్లకు మద్దతు ధరకు అదనంగా రూ.500 ఇవ్వాలని సంకల్పించారని అన్నారు. గృహజ్యోతి కింద 200 యూనిట్లు, మహిళా కోసం 500లకే సిలిండర్‌తో పాటు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన యువతకు ఉద్యోగాలు భర్తీకి ప్రాధాన్యత ఇస్తూ ఇప్పటికే 80 వేల పోస్టుల భర్తీ చేశారని అన్నారు. నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశారన్నారు. ప్రజల జీవన విధానం, కులగణన చేపట్టి దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలిచిందన్నారు. రాజ్యాంగం కల్పించిన వారి హక్కుల కోసం కులగణన చేపట్టారు. మూసినది ప్రక్షాళన ఆవశ్యకతను తెలిపేందుకు రేవంత్‌రెడ్డి పాదయాత్ర చేపట్టారన్నారు. అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్‌ను తీర్చిదిద్దేందుకు మూసీ ప్రక్షాళన చేపట్టారని, మురికినీరు, శుద్ధిచేసి, నల్గొండకు సాగునీరు అందిస్తామని ఏ పార్టీ కూడా మూసి ప్రాజెక్టు ప్రక్షాళనను వ్యతిరేకించడం



లేదని నిర్వాసితులకు పునారావాసం కల్పించాలని అంటున్నారని అన్నారు. మూసి నిర్వాసితులకు ఆదుకోవడం ప్రభుత్వ బాద్యత వారికి ఉపాధి కల్పించడంతో పాటు పునరావాసం కల్పిస్తామన్నారు. మూసి ప్రక్షాళనతో కాంగ్రెస్ పార్టీ వైభవం ఇనుమడిస్తుంది అని ప్రతిపక్ష పార్టీ నాయకులు మూసి ప్రాజెక్టుపై ప్రజల్లో అపోహలు కల్పించే ప్రయత్నం చేస్తున్నారని జీవన్‌రెడ్డి విమర్శించారు. నాలుగు దశాబ్దాలుగా తన వెన్నంటి ఉన్న నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండ శంకర్, జిఆర్ దేశాయ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయలక్ష్మి దేవేందర్‌రెడ్డి, దుర్గయ్య, మన్సూర్ రాధాకిషన్, గాజుల రాజేందర్, పుప్పాల అశోక్, చిట్లంజన్న, రమణ, మహేష్, విప్పరి అనిత, అనుమల్ల జయశ్రీ, రఘు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మంథని వార్త

## రీజినల్ స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించిన కె.వి.రామారావు



రామగిరి ప్రభాతవార్త :రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో ఆర్.జి3, ఎ.పి.ఎ, భూపాలపల్లి ఏరియాల మధ్య నిర్వహిస్తున్న రీజినల్ స్థాయి క్రికెట్ పోటీలను ఓ.సి.పి2 ఉపరితల గని మేనేజర్ కె.వి.రామారావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్నటువంటి సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి సంవత్సరం వివిధ క్రీడలలో పోటీలను నిర్వహిస్తుందన్నారు. కావున నిత్యం ఉద్యోగులు సాధన చేస్తూ, నైపుణ్యం సాధిస్తూ ముందుకెళ్లాలన్నారు. అంతేకాకుండా కంపెనీ స్థాయి, కోల్ ఇండియా స్థాయిలలో నిర్వహించు పోటీలలో నైపుణ్యాన్ని ప్రదర్శించి రీజియన్ పేరు నిలబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధి టి.నాగేశ్వర రావు, ఇంచార్జ్ పర్సనల్ విభాగాధిపతి గుర్రం శ్రీహరి, గౌరవ కార్యదర్శి వి.సునీల్ ప్రసాద్, స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్సా శ్రీనివాస్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ కె.వి.నరసింహారెడ్డి, ఇతర నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## నాగంపేట వద్ద రోడ్డు ప్రమాదం

**- వెంకటేశ్వర్లపల్లికి చెందిన ఒకరు మృతి**
**- మరొకరికి తీవ్ర గాయాలు**

ముత్తారం, ప్రభాతవార్త.

జమ్మికుంట మండలం నాగంపేట గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ముత్తారం మండలం ఓడేడు పంచాయతీ పరిధి వెంకటశ్వర్లపల్లి గ్రామానికి చెందిన చుంచు రమేష్ అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. వెంకటేశ్వర్లపల్లికి చెందిన చుంచు రమేష్ అతని స్నేహితుడు చంద్రమౌళి ద్విచక్ర వాహనంపై జమ్మికుంటకు వెళ్లి తిరిగి వెంకటేశ్వర్లపల్లి గ్రామానికి వస్తున్న క్రమంలో, నాగంపేట గ్రామం ముందుగా వెళ్తున్న వాహనాన్ని ఓవర్ టేక్ చేసే క్రమంలో ఎదురుగా వస్తున్న మరో వాహనం ఢీకొట్టింది. దీంతో రమేష్ తలకు తీవ్రమైన గాయమై రక్తస్రావం అయ్యి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనలో తీవ్ర గాయాలైన చంద్రమౌళిని జమ్మికుంటలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కాగా, రమేష్ మృతితో కుటుంబం శోకసంద్రం మునిగింది. వెంకటేశ్వర్లపల్లిలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## పిడిఎస్ బియ్యం పట్టివేత

సారంగాపూర్,ప్రభాతవార్త :



మండలంలోని లక్ష్మిదేవిపల్లి గ్రామ శివారులో శుక్రవారం సాయంత్రం పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా నిరుపేదలకు అందించే 22 క్వింటాల్ పిడిఎస్ బియ్యాన్ని తరలించే వాహనాన్ని పట్టుకున్నారు. దీని విలువ 44000 వరకు ఉంటుందని పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై దత్తాద్రి తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలంలోని లక్కారం సబ్ స్టేషన్ పరిధిలో గల ముత్తారం, అడవీ శ్రీరాంపూర్, ఖమ్మంపల్లి గ్రామాల్లో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. శనివారం ఉదయం 9గంటల నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, విద్యుత్ ఉప కేంద్రంలో అత్యవసర మరమ్మత్తుల దృష్ట్యా ఈ అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## ఐకెపి కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల మండలం పలు గ్రామాలు తాటిపల్లి, మోరపల్లి ఐకెపి కేంద్రాలు జగిత్యాల ఎఎంసి మోరపల్లి ప్యాక్స్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్వరితగతిన తూకం వేసి కేటాయించిన మిల్లులకు ధాన్యం పంపించాలని అన్ని రికార్డులు సక్రమంగా నిర్వహించాలని సిబ్బంది కేంద్రాల్లో అందుబాటులో ఉంటూ కొనుగోళ్లు సాఫీగా జరిగేలా చూడాలని అన్నారు. ఈ తనిఖీల్లో రూరల్ మండల తహశీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ భీమయ్య, ఎఫ్ఐ రాజేంద్రప్రసాద్, డిటి సివిఎస్ వరప్రసాద్, ఎపియం వి.గంగాదర్, ఆయా కేంద్రాల నిర్వాహకులు సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మహా పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

గంభీరావుపేట, ప్రభాతవార్త:

జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఈ నెల 19,20న తలపెట్టిన మహాపాదయాత్ర పోస్టర్‌ను శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఆవిష్కరించారు. మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట పోస్టర్ ఆవిష్కరించే కార్యక్రమాన్ని నిర్వహించారు. మహాపాదయాత్ర సిరిసిల్ల జిల్లా కేంద్రం నుండి మొదలు కానున్నట్లు తెలిపారు, ఇట్టి మహాపాదయాత్రలో మాలలు, మేధావులు, యువకులు, మాజీ ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల రాజ్‌కుమార్, నర్మాల గ్రామశాఖ అధ్యక్షుడు బండి రాజు, దోసల వెంకటరాజం, గొర్రె కిషోర్, దోసల శంకర్, కదారి సత్యం, నాందెడ్ అనిల్‌కుమార్, మేడ భాస్కర్, రాగుల శ్రీనివాస్, దోసల రాంచంద్రంలతో పాటు పలువురు పాల్గొన్నారు.



## జూనియర్ ఇన్స్పెక్టర్ సేవలు గణనీయం

**- ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబిరుద్దిన్**

రామగిరి ప్రభాతవార్త:



జూనియర్ ఇన్స్పెక్టర్ పుట్టపాక రాజయ్య సేవలు గణనీయమని ఆర్జీ3 ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబిరుద్దిన్ అన్నారు. ఆర్జీ3 డివిజన్ లో జూనియర్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న పుట్టపాక రాజయ్య ఆర్జీ2 డివిజన్ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సెంటినరీ కాలనీ లోని ఎస్ అండ్ పిసి కార్యాలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. బదిలీ పై వెళ్ళుతున్న జూనియర్ ఇన్స్పెక్టర్ పుట్టపాక రాజయ్య ను ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబిరుద్దిన్ శాలువాతో ఘనంగా సన్మానించారు. బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఇన్స్పెక్టర్ తాడబోయిన లింగయ్య, యాక్టింగ్ జూనియర్ ఇన్స్పెక్టర్ తోట రాజేశం, క్లర్క్ వేముల ధర్మరాజు, జమేదార్లు సంపత్, ఐ.ఓదెన్న, సిబ్బంది కట్కూరి సురేష్, దగ్గుల శ్రీనివాస్, మోరే శ్రీనివాస్, దాసు శ్రీనివాస్, ఆరెల్లి సదానందం, గుత్తికొండ రాజేందర్, అగ్గి నాగరాజు, సిహెచ్.శ్రీనివాస రాజు, ఈదుల వెంకటేశ్వర్లు, గోపతి రమేష్, ఈ.కుమారస్వామి, బైరం సదానందం, తదితరులు పాల్గొన్నారు.

# భారీ ర్యాలీ మధ్య ఎమ్మెల్యే విజ్జన్న జన్మదిన వేడుకలు

ఓదెల ప్రభాత వార్త :





ఓదెల మండల కేంద్రములో అభివృద్ధి దాత ప్రజల మనిషి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ 22 గ్రామా కమిటీ సభ్యులచే కేకులు కట్ చేసి భారీ ఎత్తున జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినారు ఈ సందర్భంగా 22 గ్రామాల చెందిన మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి మరియు సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి ఆధ్వర్యంలో ఓదెల జగదాంబ సెంటర్ నుండి భారీ ఎత్తున ఊరేగింపుగా బయలుదేరి లక్ష్మీప్రసన్న ఫంక్షన్ హాల్లో 22 కేకులతో 22 గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులతో కేకులు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే విజయ రమణారావు తనయుడు చింతకుంట గోపికృష్ణ హాజరయ్యారు ఈ సందర్భంగా మూల ప్రేమ్ సాగర్ రెడ్డి మాట్లాడుతూ ఒకేసారి ప్రియతమ నేత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదేవిధంగా ఓదెల మండల అభివృద్ధి దాత ప్రజల ప్రియతమ నాయకుడు చింతకుంట విజయ రమణారావు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అదేవిధంగా 22 గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులతో ఇంత పెద్ద ఎత్తున పుట్టినరోజు జరుపుకోవడం ఎంతో సుధీనమని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మరెన్నో పదవులు అలంకరించి ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు చేయాలని ప్రజా సంక్షేమమే తన ధ్యేయంగా పనిచేస్తున్న నాయకుడు అని వారన్నారు అదేవిధంగా ప్రియతమ నాయకుడు ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పుట్టినరోజు వేడుకల్లో స్కూల్ విద్యార్థులకు బుక్స్ పెన్నులు అదేవిధంగా వివిధ గ్రామాలలో అనేక సేవా కార్యక్రమాలు చేయాలని పలువురికి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి సింగల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి నాయకులు చీకట్ల మొండయ్య ఏఎంసి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ మాజీ వైస్ ఎంపీపీలు పిట్టల రవికుమార్ ఆ్నబాల కొమురయ్య కోట సత్యనారాయణ రెడ్డి మాజీ ఎంపిటిసిలు బోడ కుంట చిన్నస్వామి బోడకుంట శంకర్ మా జి సర్పంచ్లు డాక్టర్ దాసరి రాజన్న పడాల రాజు పుప్పాల శంకర్ సామ డిల్లి శంకర్ విజేందర్ రెడ్డి గుండేటి మధు యాదవ్ బైరి రవి గౌడ్ కంకణాల భాస్కర్ రెడ్డి యాదగిరి సమ్మయ్య నోముల సాగర్ రెడ్డి గోపతి సదానందం గడి గొప్పుల సంతోష్ తీర్థాల వీరయ్య తీర్థాల రాజారాం కొండ్ర లక్ష్మణ్ రాపెల్లి రాజయ్య తోపాటు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు

# ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

గోదావరిఖని ,ప్రభాతవార్త:



రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం స్థానిక ప్రధాన చౌరస్తాలో కేక్ కట్ చేసి, వేడుకలను నిర్వహించారు ... పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాల్వ లింగస్వామి , మహంకాళి స్వామి హాజరై కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు .వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలు దిగ్విజయంగా కొనసాగించడం జరుగుతుందని, తద్వారా ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని, భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలు అందించబోతున్నామని, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, పింఛన్లు ప్రతి ఒక్క పేదవానికి సంక్షేమ పథకం అందించడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు వెళుతుందని తెలియజేశారు. అదేవిధంగా అభివృద్ధి ధ్యేయంగా ఈ ప్రాంతానికి అనేక నిధులు కేటాయిస్తూ అభివృద్ధిలో భాగంగా ఈ ప్రాంతాన్ని సుందరంగా నిర్మించడానికి అహర్నిశలు కష్టపడుతున్న స్థానిక ఎమ్మెల్యే మక్కా న్సి ంగ్ రాజ్ ఠాకూర్ కి వెన్ను తట్టి ప్రోత్స హిస్తున్న ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు చేశారు .

# అక్రమ రికవరీనీ ఉపసంహరించుకోవాలి

**-తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం(ఐ ఎఫ్ టీ యు) ఉపాధ్యక్షులు నరేష్**

గోదావరిఖని ,ప్రభాతవార్త:



సింగరేణి వ్యాప్తంగా ఒక్కొక్క కార్మికునీ దగ్గర ..వారి ప్రమేయం లేకుండా టెంపుల్ గుడి కమిటీ పేరుతో రూ.500 సింగరేణి యాజ మాన్యం, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ. జాయింట్ గా కార్మికుల పేమెంట్ నుంచి రికవరీ చేయడం సరికాదని తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఐ ఎఫ్ టీ యు) రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ నరేష్ అన్నారు ... సింగరేణి యాజమాన్యం, గుర్తింపు సంఘం ఏఐటియూసీ లు గుడి కమిటీ ల పేరుతో కార్మికులకు చెప్పకుండా వారి ప్రమేయం లేకుండా కార్మికుల శ్రమను దోచుకుంటు న్నారన్నారు.కార్మికుల సంతకాలు తీసుకున్న అప్లికేషన్ మీద గుడి కమిటీ అని రాసి ఉందా ?అని ప్రశ్నించారు.. కార్మికులకు చెప్పేది ఒకటి.. చేసేది ఒకటీ గా ఉందన్నారు. ఎ చట్టం ఏ రూల్స్ ప్రకారం కట్ చేస్తారో.. సింగరేణి యాజమాన్యంమే జవాబు చెప్పాలని ..కార్మికుల పక్షాన ఐ ఎఫ్ టీ యు.డిమాండ్ చేస్తుందన్నారు. దొంగ తనంగా ఆన్లైన్ పేమెంట్ లో కటింగ్ చేసిన .. డబ్బులను సింగరేణి కార్మికుల ఖాతాలో వెంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ రికవరీని ఉపసంహా రించుకో వాలని భవిష్యత్ లో ఇలాం టివీ పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు..

# అన్నదాన ప్రభువు అయ్యప్పస్వామి

**- కౌటం బాబు సేవలు అభినందనీయం**

**-రామగుండం మాజీ శాసనసభ్యులు, పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్**

గోదావరిఖని ,ప్రభాతవార్త: ....

పేదవారికి ..అకలి తో అలమటిస్తున్నవారికి అన్నం పెట్టి...వారికి సేవ చేస్తే ఆ భగవంతుడికి చేసినట్లేనని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు.శ్రీధర్మశాస్త నిత్యాన్న దాన వేదిక వ్యవసాపకులు కౌటం బాబు ఆధ్వర్యంలో శుక్ర వారం గోదావరిఖని ప్రధాన చౌరస్త పోచ మ్మ గుడి వద్ద ఎర్పా టు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సేవ చేయడం ప్రతి ఒక్కరు తమ విధిగా భావించాలన్నారు. గత 18 సంవత్సరాలగా ధర్మశాస్త్ర శాస్త అన్నదాన వేదిక నిర్వహిస్తున్న కౌటం బాబు గారు అభినందనీయులన్నారు. రామగుండం నియోజకవర్గం లో విజయమ్మ పౌండేషన్ ద్వారా పెదలకు గత 5 కాలంలో తమ వంతుగా సేవ కార్యక్రమాలు నిర్వహించని చెప్పారు. ఈ రోజు



అన్నవితరణ చేసిన సాగరిక తిరుపతి రాణి దంపతులను కో రుకంటి చందర్ చారు. శ్రీధర్మశాస్త నిత్యాన్నా దాన వేదిక బాధ్యులు కౌటం బాబు ,రవీందర్ రెడ్డి ,సురేష్ ,రాకేశ్ ,రఘుసింగ్ ,కార్పో రేటర్లు పెంట రాజేష్ , బాదె అంజలి ,గాధం విజయ నాయకులు జె.వి రాజు ,పర్ల పల్లి రవి ,అచ్చే వేణు, నారాయణదాసు మారుతి ,సట్టు శ్రీనివాస్ బోబ్బలి సతీశ్ ,వెంకన్న ,కిరన్ జీ ,సతీష్ మేకల, అబ్బాస్ ఇరుగురాల్ల శ్రావన్ ,గుంపుల లక్ష్మి ,స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రామారావు జన్మదిన వేడుకలు

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ఆవరణలో శుక్రవారం రోజున ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.బాణాసంచా పేల్చి అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జూలపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గండు సంజీవ్,వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కొమ్మ పోచాలు,దూళికట్ట సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాలరావు,మాజీ జెడ్పిటిసి బోద్దుల లక్ష్మణ్,జూలపల్లి మాజీ సర్పంచ్ దారబోయిన నర్సి ంగ్ యాదవ్,బండి స్వామిఈర్ల స్వామి,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పెద్దపల్లి ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**-రక్తదానం చేసిన యువకులు ఎమ్మెల్యే అభిమానులు**

సుల్తానాబాద్ ప్రభాతవార్త...



పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పుట్టినరోజును పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలుక సతీష్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యువకులు, ఎమ్మెల్యే అభిమానులు రెడ్ క్రాస్ సొసైటీ కి 90 మంది రక్తదానం చేసి ఎమ్మెల్యే మీదనున్న అభిమానం చాటుకున్నారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు చే కేక్ కట్ చేయించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తన పుట్టినరోజు సందర్భంగా తన పట్ల కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు చూపిన అభిమానానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ అభిమానం తనపై మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధియే ధ్యేయంగా పనిచేస్తూ..కార్యకర్తల కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటానని పేర్కొన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, మున్సి పల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలుక సతీష్, అబ్బయ్య గౌడ్, బిరుదు కృష్ణ, మాజీ మార్కెట్ చైర్మన్ సాయిరి మహేందర్, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, సీనియర్ నాయకులు దామోదర్ రావు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ వైస్ చైర్మన్‌గా ఆది

సుల్తానాబాద్ ప్రభాతవార్త..



సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ పెద్దపెల్లి జిల్లా వైస్ చైర్మన్ గా మండలంలోని గర్రెపల్లి గ్రామ నివాసి గోదావరిఖని ఓసిపి త్రీ సి హెచ్ పి ఆర్ జి 2 ఐ ఎన్ టి యు సి నాయకుడు ఆది కోటేశ్వరరావును నియమించినట్లు నేషనల్ చైర్ మెన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ ఒకప్రకటనలో తెలిపారు.ఈ మేరకు వరల్డ్ బుక్ అఫ్ రికార్డు సౌత్ ఇండియా చైర్మెన్ డాక్టర్ గంప హన్మగౌడ్, నేషనల్ వైస్ చైర్మెన్ డాక్టర్ తిరుమల రావు, తెలంగాణ స్టేట్ చైర్మెన్ లోయల నర్సింగరావు వైస్ చైర్మన్ డాక్టర్ లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ కొంపల్లి లో ని ఓ హోటల్ పెద్దపెల్లి జిల్లా వైస్ చైర్మన్ గా నియామక పత్రాన్ని అందుకున్నారు. తన నియామకానికి సహకరించిన జాతీయ నాయకత్వానికి రాష్ట్ర నాయకత్వానికి కోటేశ్వరరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో తనకు అప్పగించిన బాధ్యతకు న్యాయం చేస్తానని కోటేశ్వరరావు అన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు సర్వం సిద్ధం

**- నేటి నుంచి ఇంటింటికి వెళ్లనున్న ఎన్యుమరేటర్లు**
**- అవసరమైన పత్రాలు సిద్ధంగా పెట్టుకోవాలి**
**- జిల్లాలో మొత్తం 1 లక్షా 90 వేల 626 ఇండ్లు**
**- అవసరమైన సమాచారాన్ని అందించాలి**
**- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 8, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) కు సర్వం సిద్దమైంది. ఆయా ఎన్యుమరేటర్ బ్లాక్ ల పరిధిలో ఇప్పటికే హౌస్ లిస్టింగ్ సర్వే పూర్తి అయింది. జిల్లాలోని ప్రతి కుటుంబం వివరాలు సేకరించేందుకు అధికారులు, సిబ్బందికి శిక్షణ ముగిసింది. రాష్ట్రంలోని అన్ని కుటుంబాల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) తెలుసుకోవాలనే సద్దుదేశంతో రాష్ట్ర ప్రభుత్వం సర్వే కు శ్రీకారం చుట్టింది. భవిష్యత్ లో అమలు చేయనున్నప్రతి పథకం, వివిధ ప్రణాళికలకు ఈ సర్వేలో సేకరించిన అన్ని వివరాలు కీలకంకానున్నాయి.

**జిల్లాలో మొత్తం కుటుంబాలు..** జిల్లాలో మొత్తం 1 లక్షా 90 వేల 626 ఇండ్లు , 1468 ఎన్యుమరేషన్ బ్లాక్ లలో ఉన్నట్లు గుర్తించారు. ప్రతి 150 ఇండ్ల సర్వేకు ఒక ఎన్యుమరేటర్ చొప్పున కొంతమంది రిజర్వ్ సిబ్బందితో కలిపి మొత్తం 1488 ఎన్యుమరేటర్లు , 160 మంది సూపర్వైజర్లను నియమించారు.

**టామ్ టామ్ నిర్వహించాలి..** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే షెడ్యూల్ పై టామ్ టామ్ నిర్వహించి, ఈరోజు ఎక్కడ సర్వే చేస్తారనే విషయం ప్రజలకు తెలియజేయాలి, సర్వే సమయంలో ప్రజలు కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు, రేషన్ కార్డ్ , పాస్ పుస్తకాలు అందుబాటులో ఉంచుకోవాల్సి ఉంటుంది. ప్రతి రోజు నిర్వహించే సర్వే వివరాలను ఎప్పటికప్పుడు ఎన్యుమరేటర్ మండల స్థాయిలో తాసిల్దార్ కార్యాలయంలో అప్పగించి, ఆ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేస్తే అందుకు అవసరమైన డాటా ఎంట్రీ ఆపరేటర్లను గుర్తించాలని, అవసరమైన మేర కంప్యూటర్ సిస్టంలను సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతిరోజు జరిగే సర్వే వివరాలను ఎంపీడీవో ఆధ్వర్యంలో సేకరించి ఎప్పటికప్పుడు నివేదికలు అందజేయాలని, ఆన్ లైన్ లో సర్వే డేటా ఎంట్రీ పర్యవేక్షణకు నాయబ్ తహసిల్దార్ ఆధ్వర్యంలో ఇద్దరు సిబ్బందితో బృందం ఏర్పాటు చేయాలని సూచించారు.

**ఒకటిన మొదలైన సర్వే..** రాష్ట్రంలోని అన్ని కుటుంబాల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే(సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే)లో భాగంగా ఈ నెల 01.11.2024 నుండి 03.11.2024 వరకు హౌస్ లిస్టింగ్ చేశారు. అక్కడక్కడా మిగిలిన ఇండ్ల సర్వే కూడా తేదీ 06.11.2024 నుండి 08.11.2024 పూర్తి అయింది. సర్వేలో మొత్తం 75 ప్రశ్నలు ఉంటాయి. ఇందులో 56 ప్రధాన ప్రశ్నలు కాగా, 19 అనుబంధ ప్రశ్నలు ఉంటాయి. ఇవి రెండు పార్టులుగా విభజించి, 8 పేజీల్లో వివరాలను నమోదు చేయనున్నారు. జిల్లాలోని ప్రతి కుటుంబం వివరాలు సేకరించేందుకు అధికారులు, సిబ్బందికి శిక్షణ ముగిసింది.

**నేటి నుంచి ఇంటింటికీ..** తెలంగాణలో ఇంటింటి కుటుంబ సర్వేకు సంబంధించి అధికార యంత్రాంగం కసరత్తు పూర్తి చేసింది. ఈ సర్వేలో మహిళనే గృహ యజమానిగా గౌరవిస్తూ.. . సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, కుల, రాజకీయాల కు సంబంధించిన వివిధ అంశాల్లో సమాచారాన్ని సేకరించనున్నారు.

**ఇవీ ముఖ్యాంశాలు..** సర్వేలో మొత్తం 75 ప్రశ్నలు ఉంటాయి. ఇందులో 56 ప్రధాన ప్రశ్నలు కాగా, 19 అనుబంధ ప్రశ్నలు ఉంటాయి. ఇవి రెండు పార్టులుగా విభజించి, 8 పేజీల్లో వివరాలను నమోదు చేయనున్నారు.

**పార్టు1లోని ప్రశ్నలు :..** ఈ పార్ట్ లో కుటుంబ యజమాని, సభ్యుల వ్యక్తిగత వివరాలు, విద్య, ఉపాధి, భూముల వివరాలు, రిజర్వేషన్ ప్రయోజనాలు, వలసల సమాచారం, రాజకీయ వివరాలు లాంటి అంశాలు ఉంటాయి.

**పార్టు2లోని ప్రశ్నలు ..** కుటుంబ స్థాయికి సంబంధించిన మొత్తం 17 ప్రశ్నలు ఉంటాయి. వీటిలో 7 ప్రధాన ప్రశ్నలు కాగా, మిగతావి అనుబంధ ప్రశ్నలు ఉంటాయి.- భూముల వివరాలు ..భూమి వివరాలు సేకరించే క్రమంలో ధరణిలో నమోదైన పట్టా నెంబరు, భూముల రకాలు (మెట్ట, తరి, పడావు) వంటి వివరాలను ఎకరాలుగా ఇవ్వాలి. సాగు విస్తీర్ణం, నీటి వనరు, కౌలు భూమి సాగు వంటి సమాచారాన్ని కూడా ఇవ్వాల్సి ఉంటుంది.

**రిజర్వేషన్లు పొందిన వారికి ప్రశ్నలు ..** విద్య, ఉద్యోగం కోసం రిజర్వేషన్ల సదుపాయం పొందినా, గత ఐదేళ్లలో ప్రభుత్వం నుంచి లబ్ధిపొందిన పథకాలు ఉన్నా, వాటి వివరాలు నమోదు చేయాలి. ప్రజాప్రతినిధులుగా పనిచేసిన వారి వివరాలు, పదవీ కాలం, నామినేటెడ్ వివరాలను నమోదు చేస్తారు.

**వలసలు, ఉద్యోగం, ఉపాధి వివరాలు...** ఇతర దేశాలకు, రాష్ట్రాలకు వలస వెళ్ళిన కుటుంబ సభ్యుల వివరాలు, కారణాలను అడుగుతారు. ఉపాధి, వార్షిక ఆదాయం, వ్యాపారులైతే వార్షిక టర్నోవర్, సంప్రదాయ కులవృత్తుల వివరాలను నమోదు చేయాలి.

**ఇవి తీసుకోరు.. అపోహలు వద్దు..** సర్వే సమయంలో ఫొటోలు, పత్రాలు తీసుకోరు. కుటుంబ యజమాని ఉండి ఇచ్చిన సమాచారాన్ని గోప్యంగా ఉంచుతారు. అనవసరమైన అపోహలు చెందరాదు. విద్యా వివరాలు, వైవాహిక స్థితి, దివ్యాంగుల వివరాలు, పశుసంపద, రేషన్ కార్డు నెంబరు, తాగునీటి వనరు, విద్యుత్ సదుపాయం వంటి అంశాలను నమోదు చేస్తారు. ఈ సర్వే ద్వారా తెలంగాణ ప్రభుత్వం కుటుంబ స్థితిగతులపై సమగ్ర సమాచారాన్ని సేకరించి, భవిష్యత్తు సంక్షేమ పథకాల రూపకల్పనలో ఉపయోపడే విధంగా ఉపయోగించుకోనున్నారు

**అవసరమైన సమాచారం ఇవ్వాలి..** సర్వే సమయంలో ఆధార్ కార్డులు, భూమి వివరాలకు ధరణి పాస్ పుస్తకాలు, బ్యాంక్ ఖాతా దగ్గర ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు. ఈ సర్వే చాలా కీలకం. ప్రతి కుటుంబం అందుబాటులో ఉండి సంబంధిత సమాచారాన్ని ఇవ్వాలి. సర్వేకు వచ్చే వారికీ సహకరించాలని కలెక్టర్ ప్రజలను కోరారు.

# మున్సిపల్ షటర్స్‌లో వ్యాపారం చేసుకునే వారే ఉండాలి

**- అద్దెకు ఇచ్చే వారిని తొలగించండి**
**- మున్సిపల్ చైర్‌పర్సన్‌కు మంత్రి శ్రీధర్‌బాబు మౌకిక ఆదేశాలు**

**మంథని - ప్రభాతవార్త:** మంథని మున్సిపల్ పరిధిలోని మున్సిపల్ అద్వర్యంలో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్సుతో పాటు ఇతర వ్యాపార సముదాయాల్లో వ్యాపారం చేసుకునే వారే ఉండేలా చూడాలని షెటర్స్ ను అద్దెకు ఇచ్చే వారిని గుర్తించి వారిని తొలగించాలని ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు మున్సిపల్ చైర్‌పర్సన్ పెంద్రు రమ సురేష్‌రెడ్డికి మౌకిక ఆదేశాలు ఇచ్చారు. గురువారం మంథనిలో వివిధ కార్యాక్రమంలో పాల్గొనటానికి వచ్చిన సందర్భంగా మున్సిపల్ షటర్లలో వ్యాపారం చేసుకునే వారు మంత్రి శ్రీధర్‌బాబును కలిసి తమ దుకాణాల సముదాయాల అద్దె పెంచారని దానిని తగ్గించే విధంగా చూడాలని వ్యాపారస్థులు మంత్రి శ్రీధర్‌బాబు ను కలిసి విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలు విన్న మంత్రి సానుకూలంగా స్పందించారు. అదేవిధంగా మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహించే దుకాణాల సముదాయాల్లో వ్యాపారాలు చేసుకునే వారే ఉండాలని షటర్‌ను అద్దెకు ఇచ్చే వారిని తొలగించాలన్నారు. మున్సిపల్ పరిధిలో ఉన్న అద్దె షటర్లలో కిరాయి దారు ఉన్నారా లేక అద్దెకు ఉన్నారా అనే దానిపైన వెంటనే లిస్టు రెడీ చేయాలని అద్దెకు ఇచ్చే వారిని గుర్తించి దానిలో ఎవరు వ్యాపారం చేసుకుంటున్నారో వారిపేరుపైన షటర్ కేటాయించాలని మంత్రి స్పష్టం చేశారు.




# విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

పెద్దపల్లి : పెద్దపల్లి టౌన్, పెద్దపల్లి రూరల్,
ఎడ్యుకేషన్, మున్సిపల్ కార్పొరేషన్,
అంతర్గాం, రామగుండం,
జ్యోతి నగర్ ఎన్టిపిసి, సింగరేణి ప్రతినిధి.

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364


# ప్రాథమిక సహకార సంఘాలతో రైతులకు మెరుగైన సేవలు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - నూతన వ్యవసాయ సంఘాల ఏర్పాటుపై సమీక్ష**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రైతులకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నూతన వ్యవసాయ సహకార సంఘాల ఏర్పాటుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు అన్ని రకాల సేవలు అందించడం కోసం ప్రాథమిక సహకార సంఘాల (ప్యాక్స్) జిల్లాలోని ప్రతి గ్రామం, మండలం కవర్ అయ్యే విధంగా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలో ఉన్న 20 ప్యాక్స్‌కు అదనంగా మరో 5 నుంచి 7 ప్యాక్స్ ఏర్పాటు చేయాలని, వీటి ద్వారా రైతులకు అన్ని రకాల సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి శ్రీమాల, డిడిఎం నాబార్డ్, జిల్లా మత్స్య శాఖ అధికారి, లీడ్ బ్యాంక్ మెనేజర్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# పాదయాత్ర విజయవంతం చేయాలి

**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



బిఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో జగిత్యాలలో నిర్వహించే రైతు పాదయాత్రను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు విద్యాసాగర్‌రావు పేర్కొన్నారు.జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం కావస్తున్న ఎలాంటి హామీలు నెరవేర్చకుండా రైతులను,ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని,రైతుల రుణమాఫీ చేయాలని రైతు భరోసా ఇవ్వాలని రైతులకు మద్దతుగా పాదయాత్ర తేది 12 నవంబర్ 2024 రోజున ఉదయం 8.30 గంటలకు కోరుట్ల నుండి ఎమ్మెల్యే డా.సంజయ్ ఆధ్వర్యంలో నుండి కోరుట్ల, మోహన్‌రావుపేట,మేడిపల్లి,చల్‌గల్ మీదుగా జగిత్యాల కొత్తబస్టాండ్ వద్ద సమావేశం అనంతరం రైతులతో కలిసి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తారని పేర్కొన్నారు.పార్టీలకతీతంగా అందరు పాదయాత్రకు తరలిరావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చల్‌గల్ వద్ద నుండి పాదయాత్రలో కెటిఆర్,హరీష్‌రావు,కొప్పుల ఈశ్వర్,ఎమ్మెల్సీ రమణ,సుంకె రవిశంకర్, చలిమెడ లక్ష్మినర్సింహరావు,దావ వసంతసురేష్ వివిధ హోదాల్లో ఉన్న నాయకులు పాల్గొంటారు.ధర్మపురి,చొప్పదండి,జగిత్యాల నియోజక వర్గాల నుండి సుమారు 8 నుండి 10 వేల మంది తరలి రానున్నారని రైతులు,ప్రజలు విజయవంతం చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దావ వసంతసురేష్,గట్టు సతీష్,శీలం ప్రియాంక,హరిచరణ్,సుంకె మహేష్,స్పందన, ఆనందరావు,ప్రసాద్,ఎండబెట్ల,గంగారెడ్డి,తుమ్మ గంగాధర్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

బీర్‌పూర్,ప్రభాతవార్త :

బీర్‌పూర్ మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీలక్ష్మినరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదినం సందర్భంగా బీర్‌పూర్ మండల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో శ్రీలక్ష్మినరసింహస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి అనంతరం కేక్‌కట్ చేసారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల సంతోషంగా ఉండాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు మల్లారెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షులు సుభాష్‌యాదవ్,జోగిరెడ్డి,ఉమ్మడి మండల ప్రచార కమిటీ అధ్యక్షుడు గుడిసె జితేంధర్‌యాదవ్,మాజీ జెడ్పిటిసి ముక్క శంకర్,ముక్క ప్రవీణ్,మాజీ ఎంపిటిసి ఆడెపు మల్లీశ్వరి తిరుపతి,మాజీ సర్పంచ్ రిక్కల ప్రభాకర్,మాజీ ఎంపిటిసిలు, సర్పంచ్‌లు,గ్రామాల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డి జన్మదినం నవంబర్ 8ని తెలంగాణ ప్రవాసీ దివస్‌గా ప్రకటించాలి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

గల్ఫ్ కార్మికులు,ఎన్నారైల సంక్షేమంలో భాగంగా ప్రవాసీ ప్రజావాణి అనే గొప్ప కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం టిపిసిసి ఎన్నారై సెల్ నాయకులు మంద భీంరెడ్డి,బొజ్జ అమరేందర్‌రెడ్డి కృతజ్ఞతాపూర్వకంగా ప్రజాభవన్‌ను సందర్శించారు.సిఎం రేవంత్‌రెడ్డి జన్మదినం నవంబర్ 8ని తెలంగాణ ప్రవాసీ దివస్‌గా ప్రకటించాలని వారు కోరారు.15 లక్షల గల్ఫ్ కార్మికులు,వారి కుటుంబ సభ్యుల పక్షాన గల్ఫ్ ఆత్మబంధువు రేవంత్‌రెడ్డికి వారు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ప్రవాసుల కోసం హైదరాబాద్ బేగంపేట మహాత్మా జ్యోతిభా పూలే ప్రజాభవన్‌లో ప్రతి మంగళవారం,శుక్రవారం నిర్వహిస్తున్న ప్రవాసీ ప్రజావాణి విజ్ఞప్తుల కేంద్రానికి మంచి స్పందన ఉన్నది.సెప్టెంబర్ 26నర మంత్రి పొన్నం ప్రభాకర్,ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రారంభించిన ప్రవాసీ ఫిర్యాదుల పరిష్కార వేదికకు ప్రవాస భారతీయుల కుటుంబ సభ్యులు రకరకాల సమస్యలను విన్నవించుకుంటున్నారు.

## ఆచరణతోనే సత్ఫలితాలు సాధ్యం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

నేర్చుకున్న అంశాలను ఆచరణలో పెడితేనే సత్ఫలితాలు సాధ్యమవుతాయని రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యదర్శి మంచాల కృష్ణ అన్నారు.హార్టుఫుల్ నెస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జగిత్యాల ప్రభుత్వ బాలికల కళాశాలలో ఐదు రోజుల పాటు నిర్వహించిన ధ్యాన్య శిక్షణ తరగతులు శుక్రవారం ముగిసాయి.ఈ కార్యక్రమానికి మంచాల కృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.శిక్షణ తరగతుల వల్ల తమకు ఏకాగ్రత పెరిగిందని అవసరంలేని ఆలోచనలను,ఒత్తిడిని దూరం చేసుకోవడం ఎలానో తెలిసిందని బాలికలు పేర్కొన్నారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అలియా మక్సూద్,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొట్టాల తిరుపతిరెడ్డి,అద్యాపకులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ ఎస్సైని కలిసిన జనసేన నేత

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల ట్రాఫిక్ ఎస్సైగా పూర్తి బాధ్యతలను చేపట్టిన మల్లేశంను జగిత్యాల జనసేన నియోజకవర్గ ఇంచార్జీ బెక్కం జనార్ధన్ మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం పూలబొకే అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు.జగిత్యాల జిల్లా కావడంతో రోజురోజుకు జగిత్యాల పట్టణంపై ఒత్తిడి పెరుగుతోందని ట్రాపిక్ ఫ్రీ జగిత్యాలగా మార్చాలని జనార్ధన్ ట్రాఫిక్ ఎస్సైని కోరారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలంలో ప్రభావిత ఏడు గ్రామాలకు నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగునని విద్యుత్ శాఖ ఏఈ తెలిపారు. శనిగరం, గోపాల్ పూర్, నేరేళ్ళ, లక్ష్మిపురం, గూనిపర్తి, శ్రీరాములపల్లి, అంబాల గ్రామాలలో విద్యుత్ సరఫరా ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అంతరాయం కలుగుతుందని, కావున తాత్కాలికంగా విద్యుత్ అంతరాయాన్ని గమనించి తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కమలాపూర్ విద్యుత్ శాఖ ఏఈ తెలిపారు.

## ఎస్ఓటూజిఎంగా బాధ్యతలు స్వీకరించిన ఎం.రాముడు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 ఎస్ఓటూజిఎంగా ఎం.రాముడు శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. శ్రీరాంపూర్ ఏరియా ఆర్‌కే 7 గ్రూప్ ఏజంట్‌గా విధులు నిర్వహించి పదోన్నతిపై ఆయనకు ఇక్కడకు వచ్చారు. ఏరియాలోని అధికారులు బాధ్యతలు స్వీకరించిన ఎస్ఓటూజిఎం ఎం.రామును కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి సన్మానించి, అభినందనలు తెలిపారు. ఏరియాకు సంబంధించిన విషయాలను ఈ సందర్భంగా ఆయన అధికారులను అడిగి తెలుసుకొని సింగరేణి పురోభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా రక్షణాధికారి సంతోష్ కుమార్, డిజిఎం పర్సనల్ ఎస్.అనిల్ కుమార్, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, ఏరియా సర్వే అధికారి బూక్య దేశాయి, సీనియర్ ఎస్టేట్స్ అధికారి సునీత, ఫైనాన్స్ మెనేజర్ తిరుపతి రెడ్డి, సర్వే అధికారి ఫణీంద్ర తదితరులున్నారు.

## గంజాయి కేసులో నిందితునికి 8 నెలల కారాగార జైలు శిక్ష

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

గంజాయి కేసులో నిందితునికి 8 నెలల ఖారాగార శిక్ష విధిస్తూ వేములవాడ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి జ్యోతిర్మయి శుక్రవారం తీర్పు వెల్లడించినట్లు వేములవాడ పట్టణ సిఐ వీర ప్రసాద్ తెలిపారు. గంజాయి సరఫరాకు, తాగుటకు పాల్పడిన నిందితుని పై 23.12.2020 న వేములవాడ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి నిందితున్ని రిమాండ్ కి తరలించడం జరిగిందని, విచారణ అనంతరం విచారణ అధికారి వెంకటేష్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కోర్టులో చార్జీషీట్ దాఖలు చేయగా సిఎమ్ఎస్ ఎస్ఐ రవీందర్ నాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ సురేష్ కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టారని, ప్రాసిక్యూషన్ తరపున విక్రాంత్ కేసు వాధించగా పూర్వపరాలు పరిశీలించిన న్యాయమూర్తి జ్యోతిర్మయి నిందితునికి 8 నెలల కారాగార జైలు శిక్ష విధించారు. జిల్లాలో గంజాయికి సంబంధించిన సమాచారం డయల్ 100 లేదా ఫోన్ నెంబర్ 8712656392 కి సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని సిఐ తెలిపారు.

## ఘనంగా సిఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

బోయినిపల్లి, ప్రభాత వార్త:



బోయినిపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రమణా రెడ్డి కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ నిర్వహించారు. వారు మాట్లాడుతూ.... ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రజల కోసం పనిచేసే మహోన్నతమైన నాయకుడు సిఎం రేవంత్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కూస రవీందర్, మండల అధ్యక్షులు వెన్నెల రమణా రెడ్డి, మండల సెస్ డైరెక్టర్ కొట్టేపల్లి సుధాకర్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, మాజీ సెస్ డైరెక్టర్ ఏనుగుల కనకయ్య, మాజీ జడ్పిటిసి పులి లక్ష్మిపతి గౌడ్, ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, అనుముల హరికృష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అక్రమ గుట్కా ప్యాకెట్లను స్వాధీనం

**-- కేసు నమోదు చేసిన సిఐ హరికృష్ణ**

కమలాపూర్, ప్రభాత వార్త:

పోలీస్ అధికారులు ఆకస్మిక దాడిలో కమలాపూర్ గ్రామంలోని రెండు స్థానిక కిరాణ దుకాణాలలో రూ. 7865 విలువైన అక్రమ గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకోని, దుకాణ యజమానులపై కేసు నమోదు చేసినట్లు సిఐ హరికృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కమలాపూర్ లో అక్రమంగా గుట్కా ప్యాకెట్లు విక్రయిస్తున్నట్లు పక్కా సమాచారం మేరకు చేరాల రమేష్, వేముల వీరాస్వామికి చెందిన దుకాణాల్లో తనిఖీల్లో ప్రభుత్వ నిషేదిత ఉత్పత్తులను గుర్తించి అక్రమంగా ఉన్న గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకోని కేసు నమోదు చేసినట్లు, మండలంలో ప్రభుత్వ నిషేదిత గుట్కా ప్యాకెట్లు అక్రమంగా నిల్వ ఉంచి విక్రయించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా సిఐ హెచ్చరించారు.



## పంపుసెట్లకు కెపాసిటర్లు బిగించుకోవాలి

గొల్లపల్లి,ప్రభాతవార్త :

రైతులు వ్యవసాయ పంపుసెట్టు వోల్టేజీ సమస్యతో చెడిపోకుండా ఉండేందుకు కెపాసిటర్లు బిగించుకోవాలని గొల్లపల్లి విద్యుత్ ఏడిఈ వరుణ్‌కుమార్ అన్నారు.రైతుల పొలంబాట కార్యక్రమంలో భాగంగా గొల్లపల్లి మండలంలో అగ్గిమల్ల గ్రామంలో టిజి ఎన్పిడిసిఎల్ ఆధ్వర్యంలో పొలంబాట కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వరుణ్‌కుమార్ మాట్లాడుతూ వ్యవసాయ పంపుసెట్టు వద్ద ప్యూజ్‌లు,స్టార్టర్లు నాణ్యమైన కంపెనీని అమర్చుకోవాలని పంపుసెట్టుకు కెపాసిటర్లు బిగించుకోవాలని పొలాల చుట్టూ విద్యుత్ కంచెలు ఏర్పాటు చేయడం వల్ల రైతులు,మూగజీవాలు విద్యుత్ ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని కావున విద్యుత్ కంచె ఏర్పాటు చేయవద్దని రైతులను కోరారు.అలాగే వ్యవసాయ పొలాలలో విద్యుత్ సమస్యలు ఏమైనా ఉంటే విద్యుత్ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 1912 కు సమాచారం ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈ రాకేష్‌కుమార్ విద్యుత్ సిబ్బంది,రైతులు తోట రాజిరెడ్డి,తడవేని నరేష్,గుడ్ల రాజిరెడ్డి,మిల్కురి రాజయ్య,గోస్కుల మొగిలి,సట్ట సురేష్,తూళ్ల లింగన్న,పందిరి గంగన్న,పాల్గొన్నారు.

## చందుర్తిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను చందుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మాజీ జడ్పిటిసి నాగం కుమార్ ఆధ్వర్యంలో బస్టాండ్ ప్రాంతంలో రాజీవ్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా నాగం కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని అన్నారు. రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టే ప్రభాకర్, న్యాత నవీన్, పులి సత్యం గౌడ్, మ్యాకల గణేష్, తిరుపతి, సంతపురి బాలు, చంటి ప్రసాద్, భీమ్ రాజు, కనకరాజు, పులి నారాయణ తదితరులున్నారు.

## రాజారాంపల్లిలో ఉచిత పశు వైద్య శిబిరం

పెగడపల్లి- ప్రభాతవార్త :

మండలంలోని రాజారాంపల్లి గ్రామంలో శుక్రవారం జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధ శాఖ అధ్వర్యంలో ఉచిత పశు వైద్యశిబిరాన్ని నిర్వహించారు. పశు వైద్యశిబిరంలో 114 పశువులకు చికిత్స చేసి మందులు పంపిణీ చేశారు. శిబిరంలో గర్భకోష, గాలికుంటు వాధ్యులకు చికిత్స చేశారు. పశు వైద్యాధికారి హేమలత, గోపాల మిత్ర సూపర్‌వైజర్ షాదుల్లా, వెటర్నరి ఆసిస్టెంట్ మతిన్. వినీత్, గోపాలమిత్రులు ఎండి జానీ పాష, నర్సయ్య, శంకరయ్య, తిరుపతి, పాడి రైతులు పాల్గొన్నారు.